ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం!
వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

సంపుటి 13 : : సంచిక 232 | విజయవాడ, మార్చి 2, 1973 శుక్రవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

122914

ఒరిస్సాలో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా

అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా గవర్నర్‌కు శ్రీమతి సత్పతి సిఫారసు

ఇద్దరుమంత్రులతోసహా కొందరిమద్దతు ఉపసంహరణతో ఆకస్మిక పరిణామం

భువనేశ్వర్, మార్చి 1—

ఒరిస్సాలో ఎనిమిది నెలల 15 రోజులపాటు అధికారంలో వున్న శ్రీమతి నందినీ సత్పతి మంత్రివర్గం నేటి ఉదయం రాజీనామా సమర్పించింది.

రాష్ట్ర గవర్నరు శ్రీ బి.డి. జెట్టి మంత్రివర్గం రాజీనామాను ఆమోదిస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు అధికారంలో వుండవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీమతి సత్పతి తన రాజీనామా లేఖలో అసెంబ్లీని రద్దుచేయాలని గవర్నర్‌కు సలహా ఇచ్చారు.

శ్రీమతి సత్పతి నేటి ఉదయం రాజభవన్‌కువెళ్ళి గవర్నర్ శ్రీ బి.డి. జెట్టికి మంత్రివర్గం రాజీనామాను అందజేశారు.

మంత్రివర్గం రాజీనామా చేయడంతో ప్రస్తుతం బడ్జెట్ సమావేశంలోవున్న అసెంబ్లీని గవర్నర్ ప్రోరోగ్ చేశారు.

అసెంబ్లీ సమావేశం నేటి ఉదయం 8.00 గంటలకు ప్రారంభంకావలసివుండగా కేవలం ఎనిమిది నిమిషాలముందు మంత్రివర్గం రాజీనామా చేసింది.

సత్పతి మంత్రివర్గం రాజీనామా కారణాలు వెంటనే తెలియరాలేదు. కాని పాలక పక్షంలో కొంతమంది సభ్యులు నేటిఉదయం ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకొన్నట్టు తెలుస్తున్నది

ఒరిస్సా అసెంబ్లీ నేడు భూసంస్కరణల బిల్లుపై చర్చ పూర్తిచేయవలసి వుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వ్యయానికి సంబంధించి అనుబంధ పద్దులపై అప్రోప్రియేషన్ బిల్లునుకూడా అసెంబ్లీలో నేడు ప్రతిపాదించి, ఆమోదింపవలసి వుంది.

ఒరిస్సా అసెంబ్లీమంచి రాజ్యసభకు ఒక సభ్యుని ఎన్నుకొనే నిమిత్తం పోలింగ్‌కూడా నేడు జరగవలసి వుంది.

గవర్నర్‌కు రాజీనామా సమర్పించడానికి ముందు శ్రీ నందినీ సత్పతి ఢిల్లీలోని కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో టెలిఫోనులో మాట్లాడారు

గవర్నర్ ఆమోదం

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి సమర్పించిన రాజీనామాను గవర్నర్ శ్రీ బి. డి. జెట్టి ఆమోదించి, ప్రత్యా

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీలో శ్రీ బి. వి. చర్చలు

సత్ఫలితాలిస్తాయని ఆశిస్తున్నట్టు మాజీమంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1—

ఢిల్లీలో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మొదలైన ప్రత్యేక ఆంధ్ర నాయకులు జరిపే చర్చలు సత్ఫలితాలిస్తాయనే ఆశాభావాన్ని మాజీ మంత్రి, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నాయుడు గత సాయంత్రం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నిర్వహించే ఉత్సవాలను, రాపకృష్ణరావు, ఆకెళ్ళదుర్గామణి, వి. వరలక్ష్మి, యజ్ఞ ప్రభా నాయకత్వం వహించారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు తమ ప్రసంగంలో నాగార్జునసాగర్ వద్ద కాంగ్రెసు కార్యాచరణ సమితి తీసుకొన్న నిర్ణయాలను వివరించారు.

మాజీమంత్రి శ్రీ డి. మునిస్వామి కూడా ప్రసంగించారు. బలహీన వర్గాల వారందరు ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు.

17వేల మంది స్టేట్ బ్యాంకి ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, మార్చి 1—దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన మూడు వేల కిలలలో పనిచేస్తున్న 17 వేల మంది మానేజ్ వైటింగ్ అధికారులు నిన్నటి పోయివారంనుంచి నిరవధిక సమ్మె చేస్తారు.

'ముల్కీ సమస్య క్షుద్రమైనదిగా గుర్తించకపోతే జాతికి భవిష్యత్తులేదు'

కాంగ్రెస్ కార్యకర్తల బ్రహ్మాండమైన సదస్సులో శ్రీ పి. వి. హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1—

ముల్కీ సమస్య క్షుద్రాతిక్షుద్రమైనదని గుర్తించకపోతే తెలుగు జాతికిగాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికిగాని భవిష్యత్తు లేదని మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ శాసన సభాపక్షం నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావు నెదిక్కడ కాంగ్రెస్ కార్యకర్తలను హెచ్చరించారు.

వివిధ తెలంగాణాజిల్లాల నుండి అసంఖ్యాకంగా వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో క్రిక్కిరిసిన గాంధీ భవన్ ప్రకాశం హాలులో జరిగిన సదస్సుకు శ్రీ పి.వి. నేడు అధ్యక్షత వహిస్తూ సుదీర్ఘహర్షధ్వానాల మధ్య ఈ హెచ్చరిక చేశారు.

మాజీ మంత్రులు శ్రీయుతులు జంగం వెంగళరావు, నూకల రామచంద్రారెడ్డి, వి. నరసారెడ్డి, ప్రభాకరరెడ్డి, హయగ్రీవాచారి, కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, ప్రాంతీయ సంఘం అధ్యక్షులు రాజమల్లు, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మతో సహా వేదికపై ఆసీనులైన 50—60 మంది తెలంగాణా ప్రముఖ నాయకులతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అగ్రగామి కాంగ్రెస్ నాయకుడు శ్రీ నన్నపనేని వెంకట్రావు, శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ మొదలగు వారు కూడా వున్నారు.

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు శాసన సభాపతి శ్రీ వి. జగన్నాథరావు, శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ ముకాపిరోషా, కాంగ్రెస్ కార్యకర్తలు సదస్సు ఏర్పాటుచేశారు.

రాజకీయ పరిస్థితిపైనే కాక, రాష్ట్రంలో ఇటీవ పరిస్థితిపై కూడా ఈ సదస్సులో సుమారు అయిదు గంటలు చర్చలు జరిగిన అనంతరం ఒక తీర్మానం ఆమోదించారు.

1966లో, స్వర్గీయ కాకాని వెంకటరత్నం, శ్రీ మూర్తిరాజుల మధ్య పి.సి.సి. ఎన్నికల సందర్భంలో ఒక స్థానానికి ప్రతిష్ఠాకరమైన పోటీ జరిగిన అనంతరం ఏర్పా

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ బి. వి. నేడు ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1— ప్రత్యేక రాష్ట్ర సమస్యపై ప్రధానితో చర్చలు జరపటానికి ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రేపు ఉదయం ఢిల్లీ బయలుదేరి వెళ్తున్నారు.

ప్రత్యేక రాష్ట్ర సమస్యపై పదవులకు రాజీనామా ఇచ్చిన ఎనిమిది మంది మాజీ మంత్రులు కూడా, కీలక చర్చలలో పాల్గొనేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్తారని భావిస్తున్నారు.

కేంద్రం నిరీక్షణ

ఒరిస్సా పరిస్థితిపై గవర్నర్ నివేదికకై

న్యూఢిల్లీ, మార్చి 1— రాష్ట్రమంత్రివర్గం రాజీనామాకు దారితీసిన ఒరిస్సాలోని రాజకీయపరిణామాలపై గవర్నరు నివేదిక కోసం కేంద్రం ఎదురుచూస్తున్నది. గవర్నరు నివేదిక అందిన తరువాత కేంద్రం ఆరాష్ట్ర పరిస్థితి పరిశీలిస్తుందని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.



1973 మార్చి 2 శుక్రవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి
త్రయోదశి: పూర్తి శ్రవణం: రా॥ 3–46
వర్జ్యం: ఉ॥ 6–46 నుంచి 8–27 వరకు

• • • •

1973 మార్చి 3 శనివారం
శ్రీ పరీధావి నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి
త్రయోదశి: ఉ॥ 6–34 ధనిష్ఠ: తె॥ 4–18
వర్జ్యం: ఉ॥ 7–54 నుంచి 9–27 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మరింత భారం

ఫిబ్రవరి 28 వ తేదీ సమీపిస్తుంటేనే చాలు— ఎవరిపై ఎంతగా కొత్త బరువు పడబోతున్నదని భయపడవలసి వస్తున్నది: బ్రతుకు సురెంతగా బాధాకరం కానున్నదని ఆందోళన చెందవలసి వస్తున్నది.

కొన్నేళ్ళుగా ఈ భయాందోళనలు నిజం కాని సందర్భం ఒక్కటైనా లేదు. ఈసారి కూడా తిరిగి ఇంతే జరిగింది.

1972–73 లో కంటె 1973–74 లో అదనపు పన్నుల భారం 292 కోట్లు. అయినా, ఇది భారం కానక్కరలేదని వెనుకటి ఆర్థిక మంత్రులు చెప్పిన మాటనే శ్రీ వై. బి. చవాన్ చెబుతున్నారు; తానే ఇదివరలో చెప్పిన మాటను ఆయన తిరిగి చెబుతున్నారు.

శ్రీ చవాన్ కొత్త బడ్జెట్టు ప్రతిపాదనలను సమగ్రంగా ఇప్పుడు మేము పరిశీలించబోవడంలేదు. సామాన్య ప్రజల జీవన వ్యయభారం పెరగరాదన్న పట్టుదలతో తాను కొత్త బడ్జెట్టును సిద్ధం చేసినట్టు ఆయన చేసిన ఉద్ఘాటనకు ఈనాటి వ్యాఖ్యను మేము పరిమితం చేయగోరుతున్నాము.

సామాన్య ప్రజల దైనందిన జీవితానికి వలసిన వస్తువులపై ఆర్థిక మంత్రి పన్నులను పెంచలేదన్నమాట నిజమే. అయితే, ఈ పని పరోక్షంగా జరగలేదా?

ఉదాహరణకు పెట్రోల్‌పై ఎక్సయిజ్ సుంకాన్ని కిలోలిటర్‌కు 80 రూపాయలు పెంచబోతున్నట్టు శ్రీ చవాన్ ప్రకటించారు.

మోటారు స్పేర్ పార్టులపై సుంకాన్ని కూడా పెంచనున్నట్టు ఆయన ప్రకటించారు. ఇందువల్ల బస్సు ఛార్జీలు పెరగవా? ఇది సామాన్య ప్రజల జీవన వ్యయభారాన్ని పెంచదా?

ఇనుము, ఉక్కు, రాగి మొదలైన లోహాలపై ఆయన సుంకాలను పెంచారు. ఇందువల్ల పారిశ్రామిక వస్తువుల ధరలు పెరగవా? అసలు అన్ని వస్తువుల ధరలు మండిపోతున్న ఈ రోజులలో అవి మరింత పెరగడం సామాన్య ప్రజలకు మరింత బాధాకరం కాదా?

రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు మొదలైనవాటి ధరలు పెరగడంవల్ల సామాన్య ప్రజలకు కలగగల బాధ లేదు; ఇదేవిధంగా షేవింగ్ క్రీమ్, లాంగ్ ప్లేయింగ్ రికార్డులు ఏ ధరకు వెళ్ళినా, వారికి బాధలేదు, కాని సుంకాల హెచ్చింపువల్ల రాగల కొత్త ఆదాయం 118 కోట్ల రూపాయలలో ఇట్టివాటివల్ల రాగల మొత్తం కొద్దిపాటిది మాత్రమే: మిగిలింది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సామాన్య ప్రజలనుంచి రావలసిందే.

పైగా, గతానుభవాన్నిబట్టి ప్రభుత్వం ఏదైనా ఒక పన్నును, లేదా సుంకాన్ని ఒక పైస పెంచితే, దానివల్ల ధరలలో మూడు నాలుగు పైసలకుపైగా పెరుగుదల తప్పడం లేదు. అందువల్ల ఈసారి కొత్త పన్నులు 292 కోట్ల కారణంగా ధరలలో పెరుగుదల ఒక వెయ్యి కోట్లు కావచ్చు.

పైగా, కొత్త బడ్జెట్టులో శ్రీ చవాన్ చూపుతున్న 85 కోట్ల రూపాయల లోటు మూడవ పే కమిషన్ నివేదిక వెలువడిన తర్వాత అదనపు కరవుబత్తెం కింద చెల్లించవలసిన మొత్తాన్ని లెక్కలోకితీసుకొనకుండానే. ఆ నివేదిక వెలువడిన తర్వాత అవసరమైతే మరింత ఆదాయానికి మరింతగా పన్నులను ప్రతిపాదించవలసి రావచ్చునని ఆయన ముందుగానే హెచ్చరించారు. ఇందువల్ల ఈ సంవత్సరానికి పన్నుల భారం పెరుగుదల బెడద ఇంతటిలోనైనా తీరలేదని అనుకోవాలి!

భారత ప్రభుత్వం ప్రధాన వైఫల్యాలలో ముందుగా పేర్కొనదగింది ధరలను అదుపులో పెటలేకపోవడమే: ఈ విషయంలో దాని వైఫల్యం దేశంలో మరింత అసంతృప్తికి, అశాంతికి దారి తీయగల ప్రమాదం నిజంగానే వున్నది.

"ఆందోళనలు దేశాన్ని బలహీనపరుస్తాయి"

రాజ్యసభలో ప్రధాని ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1— ప్రస్తుత దశలో ఎంత విదుద్దేశంతో ప్రారంభించిన ఉద్యమమయిన, అది దేశాన్ని బలహీనపడుస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాజ్యసభలో వివరించారు.

ఆంధ్రలో ఏర్పడిన పరిస్థితిని తమ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని కొన్ని రాజకీయ పక్షాలు ఆశించాయని, ఆ ప్రాంతంలో ఆ పార్టీలకు స్థానం లేదని, అందు చేతనే వారు కొత్తగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం నియమించాలని కోరారని ప్రధాని అన్నారు.

హెచ్చుగా రాష్ట్రాల ఏర్పాటు లేదా తక్కువ రాష్ట్రాల ఏర్పాటు దేశానికి శ్రేయస్కరమా? అన్ని విషయం పరిశీలించలేదని ప్రధాని అన్నారు.

దేశానికి ఇది క్లిష్ట సమయమని, అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యాను 1971లో బంగ్లాదేశ్ సంక్షోభం దృష్ట్యా ఆర్థికంగాను, ఇంతకు పూర్వం వచ్చిన బాధ్యతల దృష్ట్యాను ఈ దశలో ఎట్టి ఆందోళనయినా ఎంత పదుద్దేశంతో ప్రారంభించినదయిన దేశాన్ని బలహీనపడిస్తుందని ప్రధాని అన్నారు.

ముల్కీ నిబంధనలపై తెలంగాణాలో వచ్చిన ఆందోళనను ప్రధాని ప్రస్తావించారు. ఈ విషయంలో సమస్య పరిష్కారానికి కొన్ని చర్యలు ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడు ఆకస్మాత్తుగా మరొక ఆందోళన హింసాయుత చర్యలు ప్రారంభమయినాయని ఆమె అన్నారు.

చక్కని పథకం ప్రకారం హింసాయుత చర్యలు జరిగాయని, కోట్ల నిలువగల ఆస్తి నాశనమయిందని. ఈ హింసాయుత చర్యలవలన సామాన్య ప్రజలు బాధలు పడవలసి వస్తుందని ఆమె అన్నారు.

శ్రీ బి.ఎస్. మూర్తి ప్రసంగం

లోకసభలో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలన విధింపుపై శ్రీ కె. సి. పంత్ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చసందర్భంలో శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ ఆంధ్ర పార్లమెంటు సభ్యులలో సమైక్యతావాదులు ఢిల్లీలోనే వున్నారని, వారి ఓయోజకవర్గాలకు వెళ్ళకపోవడానికి కారణం వేర్పాటువాదులవలె తాము వ్యవహరించి రక్తపాతం కావాలనే దృష్టితోనే నని అన్నారు.

సమైక్యతావాదులు పరిస్థితిని చూస్తూ ఊరుకోలేరని, వారు తమ స్నేహితులతో లేఖలద్వారాను, ఫోన్ ద్వారాను సంబంధాలు పెట్టుకొని, హింసాయుత చర్యలు జరపవద్దని కోరారని శ్రీ బి. ఎస్. మూర్తి అన్నారు.

తమ వాదన సహేతుకమైనదని, సబబైనదని వేర్పాటువాదులు ఢిల్లీ వచ్చి నాయకులకు నచ్చచెప్పవలసిందిగా ఆయన కోరారు.

జనసంఘం సభ్యుడు శ్రీ జగన్నాథరావు జోషి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలు పరిష్కారానికి అవకాశంలేని పరిస్థితి ప్రతిపక్షాలు సృష్టించలేదని, ప్రభుత్వమే సృష్టించిందని అన్నారు.

రావు వీరేంద్రసింగ్ మాట్లాడుతూ కేంద్రం వాస్తవ పరిస్థితి గుర్తించడంలో విఫలమయినదని అన్నారు. ప్రజలు విడిపోవాలంటే వారి కోర్కెను అంగీకరించాలని అన్నారు.

ఆంధ్ర సమస్యవంటి వివాద గ్రస్తమైన సమస్యలకు ప్రధాని దూరంగా వుండాలని ఆయన అన్నారు. రిఫరెండం లేదా ప్రజాభిప్రాయంద్వారా అట్టి సమస్యను ప్రజలే పరిష్కరించుకొనడానికి అనుమతించాలని అన్నారు.

శ్రీ జి. ఎస్. మేల్కోటే వాదన

తెలంగాణా వేర్పాటు నాయకులు శ్రీ జి. ఎస్. మేల్కోటే మాట్లాడుతూ తెలంగాణాలో నూటికి 99 మంది ఆంధ్రులతోకలసి వుండడానికి అంగీకరించడంలేదని, ఇందుకు కారణం ఆంధ్రులు తెలంగాణావారిపై అధికులమనే రీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు.

శ్రీ ఎస్. మహంతి మాట్లాడుతూ ప్రజల ఆందోళన విషయంలో పైన్యాన్ని ఎన్నడూ వినియోగించరాదని అన్నారు. కేంద్రం తన బాధ్యతను నెరవేర్చనందుకే ఈ ఆందోళన వచ్చిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతియుత వాతావరణం ఏర్పడాలని శ్రీ కె.హనుమంతయ్య అన్నారు. పార్లమెంటులేదా రాష్ట్ర అసెంబ్లీ విస్పష్టీకరంగా ఈ సమస్యపై నిర్ణయం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల అభిప్రాయాన్ని సేకరించాలని జనసంఘ సభ్యుడు శ్రీ జగన్నాథరావుజోషి సూచించారు.

శ్రీ ఎస్.వి. గిరి మాట్లాడుతూ రాష్ట్రపతి పరిపాలనతో సమస్య పరిష్కారం కాదని ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుతోనే పరిష్కారంకాగలదని అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ పి ఎస్. రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వ వైఫల్యం వలననే రాష్ట్రపతి పరిపాలన విధించవలసి వచ్చిందని అన్నారు.

ఆంధ్రలో సమస్యలు సృష్టించడానికి కేంద్రం కారణమని మొత్తం రాష్ట్రం సమైక్యతకు ప్రమాదం వాటిల్లిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగున్నర కోట్ల ప్రజలు ఆర్థిక సంక్షోభాన్ని, నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారని, వెనుకబడినతనంతో రాష్ట్రం నాశనమవుతున్నదని ఆయన అన్నారు. ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. తమ పార్టీ సమైక్య రాష్ట్రం కోసం పోరాడిందని, సమైక్య రాష్ట్రం వుండాలని కోరుతున్నదని అన్నారు.

రాజకీయ ప్రయోజనాల సాధనకోసం కాంగ్రెసు పార్టీ వేర్పాటు ధోరణులను ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సమస్యను సత్వరం పరిష్కరించాలని, దానివలన సమైక్యతకు ముప్పు వాటిల్లుతున్నదని అన్నారు.

ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల సమ్మె కొనసాగింపు

విజయవాడ, మార్చి 1— ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల కేంద్ర కార్యాచరణ సంఘం నేడిక్కడ సమావేశమై సమ్మెను కొనసాగించడానికి నిశ్చయించింది.

వచ్చేవారం సర్వసభ్య సమావేశాన్ని జరపడానికి కూడా నిర్ణయమైంది. అయితే, తేదీని తరువాత ప్రకటిస్తారు. ఈ లోగా పరిస్థితిపై అందరూ చేయవలసిందిగా బ్రాంచి కార్యదర్శులను ఆదేశించింది.

నాయకులు వాగ్దానం చేసిన మేరకు తగినంత సహాయం ముఖ్యంగా హైదరాబాద్‌లోని జూనియర్ ఇంజనీర్లకు లభించనందుకు కార్యాచరణ సంఘం విచారం వ్యక్తంచేసింది.

సుదీర్ఘకాలం సమ్మె చేయడం ప్రభుత్వానికేకాక ఉద్యోగుల సంఘాలకు కూడా మంచిదికాదని జూనియర్ ఇంజనీర్ల సంఘం భావిస్తున్నదని. అందువల్ల ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి కేంద్రంలో చర్చిలు జరపాలని నాయకులకు విజ్ఞప్తి చేసింది.

కోర్కెలను నెరవేర్చేవరకు చర్చలు జరపవాలని భీష్మించుకొని కూర్చొనడంలో హేతుబేమీ కనిపించడంలేదని కోర్కెలన్నింటిని అంగీకరి పై చర్చలకు అవకాశం ఎక్కడ వుందని ఈ సంఘం ప్రశ్నించింది.

"కొంతకాలం ఆగిచూద్దాం" అనే విధానాన్ని విడిచిపుచ్చి సంక్షోభం నివారణకు సానుకూలమైన చర్యలు గైకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

ఉద్యమానికి క్రియాశీలమైన నాయకత్వంవహించినందుకు న్యాయాలు చేసినందుకు ఈ కార్యాచరణ సంఘం విద్యార్థులకాన్ని అభినందించింది.

సముచితమైన విధానాలను పాటించకుండా ఏడుగురు తెలంగాణా టెక్నికల్ అసిస్టెంట్స్‌ను కొత్తగూడెంలో జూనియర్ ఇంజనీర్లగా నియమిస్తూ రాష్ట్ర ఎలక్ట్రిసిటి బోర్డు గైకొన్న నిర్ణయాన్ని కార్యాచరణ సంఘం గర్హించింది.

ఈ విషయంలో కలుగజేసుకొని ఆంధ్రులకు న్యాయం చేకూర్చవలసిందిగా గవర్నర్ సంహారాదు శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేసింది.

విద్యుత్ బోర్డు చేసిన నియామకాలను రద్దుచేయడం సాధ్యంకాకపోతే 241 నిష్పత్తిని కాపాడడానికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన 14 మంది ఆంధ్ర టెక్నికల్ అసిస్టెంట్స్‌ను నియమించాలని కూడా సూచించింది.

విజయవాడ థర్మల్ ప్లాంట్‌కు అనుమతించే విషయంలోను, నెల్లూరు థర్మల్ ప్లాంట్ అభివృద్ధి విషయంలోను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయవలసిందిగా కూడా కార్యాచరణ సంఘం శ్రీ శరీన్‌కు విజ్ఞప్తిచేసింది.

విద్యుత్తుకు, పరిశ్రమలకు అవినాభావ సంబంధం కలదు కనుక ఆంధ్రప్రాంతంలో ప్రాజెక్టులు నెలకొల్పే విషయమై కేంద్రం పాక్షిక విధానాన్ని వదలిపెట్టాలని కోరింది.

కడచిన నెల తమిళనాడులో రెండు థర్మల్ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన సంగతిని కార్యాచరణ సంఘం పేర్కొన్నది.

శ్రీ దీక్షిత్‌కు శ్రీ బాజ్‌పాయ్ సవాలు

తమ పార్టీపై ఆరోపణలను రుజువుచేయాలని

బొంబాయి, మార్చి 1 — ఆంధ్రప్రదేశ్‌లో ఆందోళనకారులను తమ పార్టీ రెచ్చగొడుతున్నట్టు చేసిన ఆరోపణలను రుజువు చేయవలసిందిగా జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ మొన్న కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను సవాలు చేశారు.

ఆయన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ దీక్షిత్ ఆరోపణలకు ఆధారాలు లేవని, దురుద్దేశపూరితమైనవని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సంఘటనల గురించి హోం మంత్రికి అబద్ధపు సమాచారమైన అందివుండాలి లేదా కావాలని అబద్ధపు ఆరోపణలైనా చేసివుండాలి అని శ్రీ బాజ్‌పాయ్ విమర్శించారు. రాష్ట్ర విభజనకోసం జరుగుతున్న ఆందోళనపై విందులు వేయడానికి, తమ రాజకీయ ప్రత్యర్థులను అప్రతిష్ఠపాలు చేయడానికి ఆయన యత్నించి వుండవచ్చునని శ్రీ బాజ్‌పాయ్ వివరించారు.

"జనసంఘంపై చేసిన ఆరోపణలు రుజువుచేయవలసిందిగా నేను దీక్షిత్‌ను సవాలుచేస్తున్నాను" అని శ్రీ బాజ్‌పాయ్ పేర్కొన్నారు.

మద్రాసు అల్యూమినియం కంపెనీని స్వాధీనం చేసుకొనడానికి తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వర్తక, పారిశ్రామిక ప్రపంచానికి విస్మయం కలిగించినట్టు దక్షిణ భారత వాణిజ్య, పారిశ్రామికమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. నారాయణస్వామి ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్‌పై మరికొందరి వ్యాఖ్యలు

మద్రాసు, మార్చి 1— కంపెనీలపై కొత్తగా పన్నులు వేయకుండా వదలివేయడం, శరణార్థుల సహాయపు సుంకాలను పూర్తిగా ఎత్తివేయడం కేంద్ర బడ్జెట్‌లో చాలా ప్రోత్సాహకరమైన అంశాలని పీటీవల్ల కంపెనీలు చెల్లించే పన్నులలో రెండున్నర శాతం రాయితీ లభిస్తుందని మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి ప్రెసిడెంట్ శ్రీ జె. వి. సోమయాజులు తెలియజేశారు.

శ్రీ బి. నాగిరెడ్డి

కొత్త పన్నులవల్ల చిత్రాల నిర్మాణ వ్యయం, ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో నిర్మించే చిత్రాల వ్యయం పెరుగుతుందని దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి విమర్శించారు.

అనవసర భారంతో పరిశ్రమ ఎలా నిలబడుతుందన్న ఆందోళనను వ్యక్తంచేశారు.

వస్తు ఉత్పత్తిదారుల బోర్డు ఉపాధ్యక్షుని వ్యాఖ్య

హైదరాబాద్, మార్చి 1— ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఆర్థిక మంత్రి వ్యత్యాసాలు చూపక సమపాళంలోగల బడ్జెట్‌నే ప్రతిపాదించారని అఖిలభారత వస్తు ఉత్పత్తిదారుల బోర్డు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎన్. సూరన్న వ్యాఖ్యానించారు.

శ్రీ పి. ఎల్. భండారి

ఉత్పత్తికి ప్రాధాన్యతనిచ్చే బడ్జెట్‌ను ప్రతిపాదించగలరని భావించినా కొంతవరకు మాంద్యానికి ఆస్కారం కల్పించినా కూడా మొత్తంమీద సక్రమ పంథాలో చర్యలు గైకొనినట్టు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. భండారి వ్యాఖ్యానించారు.

కంట్రోలు దరకు పెట్రోలు, కిరసనాయిల్ అమ్మకం

—ప్రకాశం జిల్లా కలెక్టరు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, మార్చి 1— స్టాకు వచ్చిన వెంటనే వచ్చే సోమవారంనుంచి పెట్రోలు, కిరోసిన్ ఆయిల్ కంట్రోలు ధరలకు అమ్మించగలమని జిల్లా కలెక్టరు శ్రీ టి. ఆర్. ప్రసాద్ తెలియజేశారు.

గోధుమలు, రవ్వ, మైదా కంట్రోలు ధరలకు వంపిణీని సహకార సంఘాలకు అప్పగించనున్నట్టు కూడా ఆయన తెలిపారు.

కిరోసిన్ ఆయిల్ లీటరు రెండు రూపాయలకు అమ్ముతున్నట్టు. రవ్వ, మైదా, గోధుమవంటి నిత్యావసర వస్తువులను కీలక్లు కంట్రోలు ధరలకు అమ్మడంలేదన్న విషయం కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు.

శివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే యాత్రికులకు దోర్నాలవద్ద ప్రజలకు ఇంజక్షన్లుచేసే విషయమై సమ్మెచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో చర్చించినట్టు కలెక్టరు ప్రకటించారు.

శివరాత్రి వ్రతానికి చేపేముందు ఇంజక్షన్లు చేయించుకొనవలసిందిగా కలెక్టరు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నోటుపల్లి త్రవ్వకాలలో 11 విగ్రహాలు లభ్యం

మోటుపల్లిలో జరుగుతున్న త్రవ్వకాలలో 11 విగ్రహాలు లభించాయి. అందులో నాలుగు అడుగుల ఒక అంగుళం ఎత్తైనవి నటరాజ విగ్రహం కూడావుంది. ఇవి ఎంత లోహాలతో తయారు చేసినవి.

ఈ విగ్రహాలు 13 వ శతాబ్దం నాటివని అనుకుంటున్నారు. వీటిని ప్రస్తుతం చీరాల సబ్ ట్రెజరీ ఆఫీసులో వుంచారు. తర్వాత వాటిని చీరాల, ఒంగోలు, మరి ఇతరచోట్ల ప్రజల దర్శనార్థం వుంచుతారు.

ఒంగోలులో 10 మంది అరెస్టు

ఇక్కడి టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట పికెటింగ్ చేస్తున్న ఎదిమందిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

ఆమరణ దీక్ష చేస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ గత నెల 15వ తేదీనుంచి ఇక్కడ ఆమరణ నిరాహారదీక్ష జరుపుతున్న శ్రీ సింగరాజు వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టుచేసి, ఎద్దుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

ఆయన పరిస్థితి మెరుగౌతున్నదని ఆసుపత్రి సూపరింటెండెంటు తెలిపారు.

ప్రత్యేక రాష్ట్ర ప్రాతిపదికపై ఢిల్లీతో చర్చలు

కాకాని బ్రిగేడ్ హర్షం

విజయవాడ, మార్చి 1— "కాకాని బ్రిగేడ్" రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ అలవాటి శివాజీ, అర్గనైజరు శ్రీ అక్కినేని సుభాస్‌చంద్రబోస్, శ్రీ అడ్డుమిల్లి జయప్రకాష్‌లు ఈ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:

"గత నాలుగు మాసాలుగా ఆంధ్ర ప్రాంతంలోని ఆబాలగోపాలం ప్రత్యేక రాష్ట్రంకోసం తీవ్రమైన పోరాటం జరుపుతున్నారు. ఈ పోరాటంలో అనేకమంది యువకులు తమ అమూల్యమైన ప్రాణాప్రాణాలను పోగొట్టుకొన్నారు.

శాసనసభ్యులలో అధిక సంఖ్యాకులు ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి సల్పుతున్నారు. దురదృష్టవశాత్తు కొద్దిమంది మాత్రమే ప్రజాభిప్రాయాన్ని తృణీకరించి పదవులకొరకు హైదరాబాద్‌లోను, ఢిల్లీలోను మకాంపెట్టి, ఆంధ్రలో ఉద్యమం లేదని, అది టూస్వాములు, స్వార్థపరుల ఉద్యమమని జట్లు జట్లుగా ఢిల్లీ వెళ్ళి కేంద్ర నాయకత్వాన్ని తప్పుత్రోవ పట్టించే విధంగా చెప్పడం జరిగింది.

"మన ప్రత్యేక రాష్ట్రవాదుల తరపున బాధ్యతగల నాయకులు ఏ పరిస్థితులలో మనం ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నామో, ప్రత్యేక రాష్ట్రంలోనే ఆంధ్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు కలదని, గత 16 సంవత్సరాలుగా సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర ప్రజలకు జరిగిన అన్యాయాలు, అవమానాలు ఏమిటో పూర్తిగా కేంద్ర నాయకత్వానికి వివరించవలసిన బాధ్యత ఎంతైనా వున్నది. దీనిని ఎవరూ కాదనజాలరు.

"చర్చలు జరగనిదే ఏ సమస్య పరిష్కారం కాదు

సమస్యను అర్థమయ్యేటట్లు చెప్పాలంటే అది ముఖాముఖి చర్చల ద్వారానే సాధ్యం. ఇట్టి తరుణంలో ఆవేశంతోపాటు రాజకీయ పక్వత కూడా అవసరం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఎరిపక్వ దశకు వచ్చిన ఈ తరుణంలో ప్రత్యేక రాష్ట్ర విషయంపై కేంద్ర నాయకత్వంతో చర్చలు జరపడం ఎంతైనా అవసరం. బాధ్యతగల కొందరు పెద్దలు చర్చలు జరుపవద్దని చెబుతున్నారు. ఇది బాగా పరిశీలించదగ్గ విషయం. ఒకవంక సమైక్యతావాదులు బృందాలు బృందాలుగా బాయిబాయి వాదాన్ని గురించి చెబుతూవుంటే మరోవైపు వాదాన్ని గురించి చెప్పడంలో తప్పులేదు. కాబట్టి ఆంధ్ర కాంగ్రెస్ అగ్రనాయకులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తదితరులు ప్రత్యేక రాష్ట్ర విషయంపై కేంద్ర నాయకత్వంతో చర్చలు జరపడం హర్షించదగ్గ విషయం".

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

కరీంనగర్ విద్యార్థుల నిర్ణయం

హైదరాబాద్, మార్చి 1— కరీంనగర్‌లోని విద్యార్థులు "మంకమ్మతోట"లో ఇటీవల శ్రీ వి. ఎ. రమణ అధ్యక్షతన సమావేశమై, ఉద్యమం తీవ్రతరం చేసేందుకు కార్యక్రమాన్ని చర్చించారు. సమావేశానికి కళాశాల జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతోబాటు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. రాజగోపాలరావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

సమావేశంలో విద్యార్థి నాయకులు శ్రీయుతులు రాజేశం, మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

విద్యార్థి నాయకుల ఫ్రంట్ నియామకం

తెలంగాణా కాంగ్రెసు పోరం నిర్వహించే సామూహిక సత్యాగ్రహాలలోపాల్గొనాలని తెలంగాణా విద్యార్థుల ఫ్రంట్ నిన్న ఇక్కడ నిశ్చయించింది.

వియత్నాంలో హెలికాప్టర్ల రాకపోకల రద్దు

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం చర్య

సైగాన్, మార్చి 1— వియత్నాంలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి చెందిన హెలికాప్టర్ల ప్రయాణాలను నిలిపివేశారు.

కడచిన 24 గంటలుగా హెలికాప్టర్లను అల్పివేయగలమని బెదిరింపులు వస్తున్న దృష్ట్యా ఈ చర్య గైకొన్నారు.

అమెరికన్ యుద్ధ ఖైదీల కొత్త జాబితా

హనోయ్‌లో విడుదలకానున్న అమెరికన్ ఖైదీల కొత్త జాబితాను ఉత్తర వియత్నాం కర్నల్ సైగాన్ తీసుకొని వస్తున్నట్టు తెలుస్తున్నది.

విదేశాంగ మంత్రుల సమావేశం

దక్షిణ వియత్నాంలో ఉత్పన్నమైన తీవ్ర పరిస్థితిని పరిష్కరించడానికి "తగు చర్యలు" గైకొనేనిమిత్తం పారిస్ సమావేశంపై సంతకాలు చేసిన నాలు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఏర్పాటుచేయాలని దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వం తెలియజేసింది.

ఉత్తరవియత్నాం కూడా బలపరచిన ఈ ప్రతిపాదనను అమెరికాకు పంపినట్టు విప్లవ ప్రభుత్వం తెలియజేసింది.

ఉత్తర వియత్నాం సైనికాధికారి ప్రకటన

యుద్ధ విరమణ ఒప్పందం ప్రకారం అమెరికన్ యుద్ధఖైదీల విడుదల రెండవ దశ ఆదివారంతో పూర్తయిందని ఉత్తర వియత్నాం సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ హోవాన్ సిన్ ప్రకటించారు.

లావోస్‌లో అన్ని పక్షాల సమావేశం

యుద్ధ విరమణ పర్యవేక్షణకు, మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన అంశాలను చర్చించడానికి లావోస్ ప్రభుత్వం పాథెట్ లావోలు సంప్రతింపులు జరపడానికి అంగీకరించాయి.

ఏప్రిల్ 21 నాటికి పాకిస్తాన్‌కు శాశ్వత రాజ్యాంగం ఏర్పాటు

ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 1— పాకిస్తాన్‌కు అనుకున్న ప్రకారం ఏప్రిల్ 21 వ తేదీన శాశ్వతరాజ్యాంగం ఏర్పడగలదని ప్రెసిడెంట్ భుట్టో చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది

కడచిన అక్టోబర్‌లో అఖిలపక్ష సమావేశంలో రాజ్యాంగంపై జరిగిన ఒప్పందం నుంచి ఎట్టి మార్పు వుండబోదని భుట్టో స్పష్టం చేశారు.

బలూచిస్తాన్‌లో ఎన్నికల్లో ఒక సభలో ప్రసంగిస్తూ, ఇస్లాంమతం ప్రాతిపదికగా ఫెడరల్, పార్లమెంటరీ రాజ్యాంగం ఏర్పడగలదని ఆయన చెప్పారు.

రాశిఫలం

2–3–1973 శుక్రవారం

శ్రీ పరీధావి మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం. శ్రవణం నక్షత్రం. శుభకరమయిన రోజు. ప్రారంభించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతవి.

మేషం: ఈరోజు యెక్కువ జాగ్రత్త గడపాలి. ఇనుము మొదలైన లోహాలవల్ల దెబ్బలు తగులుతవి. బంధువులు వస్తారు. డబ్బురాబడి వస్తుంది. వృత్తిలో క్రమ యెక్కువ.

వృషభం: ఇతరుల డబ్బు, ఇతర హంగులు మొదలైనవి ఆశాంతి కలిగిస్తున్నవి. అనుకోన్న పనులు సక్రమంగా నెరవేరవు. డబ్బు ఖర్చు ఎక్కువ. తగాదాలలో దిగవద్దు. వృత్తిలో విముఖత్వం.

మిథునం: చిక్కు బోర్డులో తిరుగుతారు. ఆరోగ్యం బాగుండదు. స్వజనుల దగ్గరనుంచి ఆందోళన కలిగించే ఉత్తరాలు వస్తవి. సంఘ కార్యాలలో బాధ్యతలు పైన పడుతవి.

కర్కాటకం: దైవ కార్యాలు జరుగుతవి. తృప్తికరంగా డబ్బు సంపాదిస్తారు. మీ మీద అదరణ, అభిమానం లేనివారితో లేనిదేనాలు పెట్టుకోవద్దు. అశ పెట్టుకొన్న అప్పులు రాదు. విద్యా ప్రయత్నాలకు అనుకూలం.

సింహం: దండిగ పనులు చేస్తారని కనబడుతున్నది. తొందరపాటు తగ్గించుకోవాలి. శుభకార్యాలు నిశ్చయమయిన నిర్ణయానికి వస్తవి. ఉద్యోగంలో వృద్ధివచ్చే సూచన లున్నవి.

కన్య: బుద్ధిబలంతో పనులు నెరవేర్చుకొంటారు. ఆరోగ్యం సరిగా వుండదు. వ్యవహారాలలో గెలుస్తారు. కుటుంబంలో అనుకూలత ఎక్కువ. మాటకై డబ్బు దండగలు భరిస్తారు.

తుల: ఈ రోజు విజయప్రదమైన రోజు. ఆలోచించిన పనులు సాధించుకొంటారు. పట్టుదల పెరుగుతుంది. స్థిరాస్తి సంబంధంలో తగాదాలు వస్తవి.

వృశ్చికం: ఈ రోజు డబ్బు చిక్కుల రోజు. యితరులపేరు

ఒరిస్సా సంక్షోభం: సత్పతి వివరణ

(1 వ పేజీ తరువాయి)

మ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు అధికారంలో కొనసాగవలసిందిగా శ్రీమతి సత్పతిని కోరినట్లు అధికారరీత్యా తెలుస్తున్నది.

శ్రీమతి సత్పతి తన రాజీనామా లేఖలో రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయవలసిందిగా గవర్నరుకు సలహా యిచ్చినట్టు అధికారరీత్యా తెలియవచ్చింది.

"మంత్రులు ఎవరు రాజీనామాలు పంపలేదు"

తన మంత్రివర్గ సభ్యుల నుంచి కాని, కాంగ్రెసుపార్టీ సభ్యుల నుంచికాని తనకు ఎట్టి రాజీనామాలు అందలేదని ముఖ్యమంత్రి శ్రీమతి సత్పతి చెప్పారు.

గవర్నరుకు రాజీనామా సమర్పించడానికి ముందు గవర్నరుకు శ్రీమతి నందినీ సత్పతి ప్రత్యేకంగా ఒక వర్తమానం పంపుతూ మంత్రివర్గంనుంచి ఉపముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌత్రాయ్, గిరిజన, గ్రామీణ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ గంగాధర్ ప్రధాన్‌లను తొలగించవలసిందిగా సిఫారసుచేశారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలకు అభ్యుదయకర పద్ధతిలో పరిష్కారమార్గమని ఈ చర్యలవల్ల ప్రజల తీర్పును తెలుసుకొనడానికి ఎన్నికలు జరపడం మంచిదని భావించి, అసెంబ్లీని రద్దు చేయవలసిందిగా గవర్నరుకు తాను సలహా ఇచ్చానని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి చెప్పారు.

మంత్రివర్గం రాజీనామాను నేటి ఉదయం గవర్నరుకు సమర్పించిన తర్వాత ఆమె ఒక పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"ఈ సంఘటనల ప్రాముఖ్యాన్ని ఒరిస్సా ప్రజలు గ్రహించగలరని విశ్వసిస్తున్నాను. అభివృద్ధి విరోధకశక్తులకూటం కుట్రలను అదిరే అంతమొందించడం అవసరమని ఒరిస్సా ప్రజలు గుర్తించగలరని ఆశిస్తున్నాను.

"నా మంత్రి మండలి రాజీనామాను గవర్నరుకు అందజేశాను. ఈ వేళ ఉదయం మంత్రివర్గం అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి రాజీనామా చేయాలన్న నా అభిప్రాయాన్ని తెలియజేశాను. అసెంబ్లీని రద్దు చేయవలసిందిగా గవర్నరుకు సలహా యివ్వడానికి మంత్రివర్గం నాకు అధికారమిచ్చింది. దానికి అనుగుణంగా నేను వ్యవహరించాను.

ప్రభుత్వంపై ఇద్దరు మంత్రుల కుట్ర

"ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇద్దరు మంత్రులు కుట్ర చేస్తున్నట్టు గత కొద్ది రోజులుగా నాకు వార్తలు అందుతున్నాయి. రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలపట్ల శ్రద్ధ వహించడం కష్టసాధ్యమైనది.

"ప్రభుత్వం తలపెట్టిన అభ్యుదయ చర్యలన్నింటినీ అభివృద్ధి విరోధకులైన ప్రతి పక్షం గట్టిగా ప్రతిఘటిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ విదితమే. అభివృద్ధి విరోధక శక్తుల కార్యకలాపాలను ఇద్దరు మంత్రులు ప్రోత్సహిస్తున్నారు. భూ సంస్కరణల బిల్లును అసెంబ్లీ ఆమోదించేటట్టు చేయాలని మేము కృతనిశ్చయంతో వుండగా, దాన్ని వమ్ముచేయడానికి ప్రతిపక్షం అన్ని రకాలుగా యత్నిస్తున్నది.

"ఒరిస్సారాజకీయాలు అవినీతితో కలుషితమైనాయి. దాని ఫలితంగా రాష్ట్ర పురోగతి నిలిచిపోయింది. దీనికి బాధ్యులైనవారి శిక్షించాలని మేము కృతనిశ్చయంతో వున్నాము. అందుకే కొందరు ఆకుల వ్యవహారంలో ఒకప్పుడు అధికారంలో వున్నవారు చేసిన అవకతవకలను గురించి దర్యాప్తుజరపడానికి ఒక కమిషన్ నియమించాము. సరోజ్ ప్రసాద్ కమిషన్ నివేదిక ప్రాతిపదికగా డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్‌పై చర్య గైకొనాలని నిర్ణయించాము. ఇటువంటి అత్యధిక ప్రధానమైన విషయాలలో కూడా ఇద్దరు మంత్రుల నుంచి నాకు సహకారం లభించలేదు. అందువల్ల వారిరువురిని మంత్రిమండలి నుంచి తొలగించవలసిందిగా ఈ ఉదయం నేను గవర్నరుకు సిఫారసుచేశాను."

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి తన మంత్రివర్గం రాజీనామాను నేడు గవర్నరుకు సమర్పించినట్టు రాజభవన్ నుంచి ప్రకటన వెలువడింది.

రాష్ట్రపతికి ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశమివ్వాలని

ఒరిస్సాలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమివ్వవలసిందిగా కోరుతూ రాష్ట్రపతికి, ప్రధానికి నేడు అరుగురు ప్రతిపక్ష నాయకులు సంయుక్తంగా టెలిగ్రాం పంపారు.

టెలిగ్రాం పంపిన నాయకులు: శ్రీ బిజూ పట్నాయక్, ఆర్. ఎన్. సింగ్‌దేవ్ (స్వతంత్ర) డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ (ఇండిపెండెంట్ కాంగ్రెసు డాక్). శ్రీ బన మాలిదాస్ (మార్క్సిస్ట్), శ్రీ రౌత్రాయ్ శ్రీ ప్రధాన్.

140 మంది సభ్యులుగల ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలం 48 మాత్రమే అయినప్పటికీ ఉత్కళ కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలకు చెందిన కొంతమంది సభ్యుల మద్దతుతో సత్పతి మంత్రివర్గం ఏర్పడినదని వారు ఆ టెలిగ్రాంలో పేర్కొన్నారు.

ఇప్పుడు ఉత్కళ కాంగ్రెసు, స్వతంత్ర పార్టీల సభ్యులు హెచ్చుమంది కాంగ్రెసుకు ఉపసంహరించుకొని ఒరిస్సా అసెంబ్లీలో గుర్తించబడిన ప్రతి పక్షమైన ప్రగతి లెజిస్లేటర్ పార్టీలో చేరారని వారు పేర్కొన్నారు.

ప్రగతి లెజిస్లేచర్ పార్టీ అత్యవసర సమావేశం

ప్రగతి లెజిస్లేటర్ పార్టీ నేడు అత్యవసరంగా సమావేశం జరిపి ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటుకు ప్రగతి లెజిస్లేటర్ నాయకుడు శ్రీ బిజూపట్నాయక్‌ను ఆహ్వానించాలని రాష్ట్ర గవర్నర్‌ను కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు. అసెంబ్లీ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కూడా వీరు కోరారు.

ఆ సమావేశంలో శ్రీ పట్నాయక్ ప్రసంగిస్తూ, ఈ భవయంలో తన విధ్యుక్తాన్ని ఒకటి రెండు రోజులలో తెలుపగలనని చెప్పారని తెలియజేశారు.

కాంగ్రెసునుంచి శ్రీ రౌత్రాయి రాజీనామా

మంత్రిమండలి నుంచి, కాంగ్రెసుపార్టీ నుంచి రాజీనామా చేస్తూ తాను పంపిన్న శ్రీమతి సత్పతికి పంపిన లేఖ ప్రతిని శ్రీ రౌత్రాయ్ నేడు విడుదలచేశారు. ఈ లేఖ ప్రతులను తాను ఈ వరకే రాష్ట్రగవర్నర్‌కు, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మకు పంపినట్టు ఆయన చెప్పారు.

రాష్ట్ర అసెంబ్లీలో తమ సభ్యులు 78 మంది కలరని శ్రీ బిజూపట్నాయక్ చెప్పారు.

రాష్ట్రానికి తమ పార్టీ సమర్థమైన, అభ్యుదయకర, సుస్థిర మంత్రివర్గాన్ని చేకూర్చగలదని శ్రీ బిజూపట్నాయక్ చెప్పారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ వ్యాఖ్య

శ్రీమతి నందినీసత్పతి ప్రభుత్వంతర్వాత పతనమయ్యే ప్రభుత్వం కేరళలో అచ్యుత మీనన్ ప్రభుత్వమే కాగలదని మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె.గోపాలన్ నేడు మంగుళూరులో వ్యాఖ్యానించారు.

లోకసభలో ప్రతిపక్షాల ఆందోళన

కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా తర్వాత ఒరిస్సాలో రాజకీయ పరిస్థితిపట్ల కమ్యూనిస్టు పార్టీ మినహా లోకసభలోని

ఒరిస్సాలో రెండేళ్ళలో మూడవ మంత్రివర్గం రాజీనామా

భువనేశ్వర్, మార్చి 1— కడచిన రెండేళ్ళ కాలంలోను ఒరిస్సాలో రాజీనామా చేసిన మంత్రివర్గాలలో శ్రీమతి సత్పతి మంత్రివర్గం మూడవది.

రెండు దశాబ్దాలపాటు ఒరిస్సాలో పాలనచేసిన కాంగ్రెసుపార్టీ 1967 ఎన్నికలలో ఓడిపోవడంతో స్వతంత్ర—జనకాంగ్రెసు మిశ్రమ మంత్రివర్గం శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నాయకత్వాన అధికారంలోకి వచ్చింది.

1971 జనవరి 5వ తేదీన జనకాంగ్రెసు తమ మద్దతును ఉపసంహరించుకొనడంతో శ్రీ సింగ్‌దేవ్ మంత్రివర్గం పతనమైనది.

1971 మార్చి 5వ తేదీన జరిగిన మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి అసెంబ్లీలో పూర్తి మెజారిటీ లభించనప్పటికీ పెద్ద పార్టీగా ఎన్నికైనది. అప్పుడు స్వతంత్ర - ఉత్కళ కాంగ్రెసు - జార్ఖండ్ మిశ్రమ మంత్రివర్గం శ్రీ విశ్వనాథదాస్ నాయకత్వాన ప్రమాణస్వీకారం చేసింది.

ఆ తర్వాత ఉత్కళ కాంగ్రెసు కాంగ్రెసుపార్టీలో సంలీనం కావడానికి నిర్ణయించుకొనడంతో 1972 జూన్ తొమ్మిదవ తేదీన విశ్వనాథ్‌దాస్ మంత్రివర్గం రాజీనామా చేసింది. ఆ తర్వాత జూన్ 14 వ తేదీ సత్పతి మంత్రివర్గం ఏర్పడింది.

మిగతా ప్రతిపక్షాల సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు అక్కడ మంత్రివర్గం ఏర్పాటుకు ప్రతిపక్షాలకు అనుమతివివ్వాలని వారు కోరారు.

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన ఎప్పుడు విధిస్తారు? అని శ్రీ భగవత్ ఝా ఆజాద్ (కాంగ్రెసు) ప్రశ్నించగా ప్రతిపక్ష సభ్యులు ఆయనతో వాగ్వివాదానికి దిగారు.

రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయవలసిన అవసరం లేదని జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ అన్నారు. ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటుచేయవలసిందిగా ప్రతిపక్ష నాయకులు గవర్నర్ ఆహ్వానించాలని ఆయన చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటు కావడం కాంగ్రెసు పార్టీకి ఇష్టం లేదు కాబట్టి, రాష్ట్రపతిపాలన విధించాలని కుట్ర జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

రాజ్యసభలో

రాజ్యసభలో ఏర్పడిన "రాజ్యాంగ సంక్షోభం"గురించి రాజ్యసభలో ప్రస్తావించడానికి ప్రతిపక్ష సభ్యులు నేడు విఫల యత్నం చేశారు.

ఒరిస్సాలో 25 మంది కాంగ్రెసు సభ్యులు పార్టీ ఫిరాయించడంతో పాలకపక్షం మైనారిటీ అయినదని, ఈ విషయమై ప్రభుత్వం ప్రకటన చేయాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ లోకనాథమిశ్రా కోరారు.

దీనిని డాక్టర్ భాయి మహావీర్ (జనసంఘ్), డాక్టర్ మాథ్యూ మరియన్ (మార్క్సిస్టు), శ్రీ ఎస్.పి. షాహి (సోషలిస్టు) బలపరిచారు.

అయితే, ఈ సమస్యను సభలో ప్రస్తావించడానికి శ్రీ మిశ్రాకు సభాధ్యక్షుడు శ్రీ పాథక్ అనుమతిఇవ్వలేదని, అందువల్ల తాను కూడా అనుమతించలేనని ఉపాధ్యక్షుడు శ్రీ కేశ్ మురహరిపేర్కొంటూ, వారి అభ్యర్థనను తిరస్కరించారు.

శ్రీ బిజూ పట్నాయక్ వ్యాఖ్య

శ్రీమతి సత్పతి రాజీనామా చేయడం ద్వారా అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయినట్టు అంగీకరించారని. ఈ దశలో అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా గవర్నర్‌కు సలహా ఇవ్వడానికి అమెకుహక్కు లేదని శ్రీ బిజూ పట్నాయక్ నేడు భువనేశ్వర్‌లో పత్రికల వారికి చెప్పారు.

అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా గవర్నరుకు సలహా ఇవ్వడం ద్వారా ప్రజలను మోసగించడమేనని మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణమెహతాబ్ వ్యాఖ్యానించారు.

రాజీనామా చేయడానికి ముందే మంత్రివర్గం అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయిందని, అందువల్ల అసెంబ్లీని రద్దు చేయవలసిందిగా గవర్నర్‌ను కోరే హక్కు ఆ మంత్రివర్గానికి లేదని మరొక మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ చెప్పారు.

శ్రీ గౌతు లచ్చన్న వ్యాఖ్య

విజయవాడ, మార్చి 1— దారిద్ర్యాన్ని తొలగించాలన్న నినాదం క్రమంగా దరిద్రులను తొలగించే విధంగా మారుతున్నదనడం స్పష్టమవుతున్నదని శాసనమండలి సభ్యుడు శ్రీ జి. లచ్చన్న 1973-74 వ సంవత్సరపు ద్రవ్యోల్బణ బడ్జెట్‌పై వ్యాఖ్యానించారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ ప్రతి వస్తువు ధర మరొక వస్తువుపై అంతర్గతంగా ఆధారపడి వున్నందువల్ల ఏ వస్తువుపైన పన్నును పెంచినా మొత్తంమీద ధరలు పెరుగుదలకు దారితీయబోదని ఎవరైనా అనగలరా అని ఆయన ప్రశ్నించారు.

సత్పతి మంత్రివర్గం

ఒరిస్సాలోని సత్పతి మంత్రివర్గం పతనం సహజమైనదేనని వ్యాఖ్యానించారు.

అధికార కాంగ్రెసుకు అనుకూలంగా తెచ్చిపెట్టుకొన్న మెజారిటీ ఎధావాలు, కార్యక్రమాలు, సిద్ధాంతాలపైన గాక అధికారంలోబాటలో ఆశపడి వున్నందువల్ల అట్టి మంత్రివర్గం పతనం కావడం సహజమేనని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ పి. వి. హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

పైన సభను మినహాయిస్తే ఇటీవల గాంధీ భవనంలో ఏ కార్యక్రమానికి హాజరు కానంత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నేటి సభకు హాజరైనారు.

ప్రకాశంహాలు బాల్కనీ క్రిక్కిరిసిపోగా, బయట ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన షామియానాలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలు అనంఖ్యాకంగా కన్పించారు. వారంతా ఇందిరాగాంధి బొమ్మ చుట్టూ విలబడి. బ్యాడ్జీలు ధరించి వున్నారు.

నగరంలో అన్ని ప్రాంతాల నుంచేకాక వివిధ జిల్లాలనుండి వచ్చిన వారిలో అనేకమంది నిన్నటివరకు ప్రత్యేక రాష్ట్ర వాదులుగా కొనసాగిన వారు. శ్రీ చెన్నారెడ్డి గట్టి అభిమానులు అని చెప్పబడే వారు కూడా ఉండడం మరొక విశేషం.

పదే పదే సుదీర్ఘ కరతాళధ్వనులు చేస్తూ ఇందిరా గాంధి జిందాబాద్, కాంగ్రెస్ వర్ధిల్లాలి, శ్రీ పి.వి. జిందాబాద్ అనే నినాదాలతో ప్రకాశం హాలు, గాంధీ భవన్ మార్మోగిపోతుండగా ఎంతో ఉద్వేగంతో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, 1956 లో ఆంధ్ర, తెలంగాణా ప్రాంత నాయకుల మధ్య కుదిరిన ఒప్పందమే తమ బ్రతుకు దానిపైనే తమ గమనం ఆధారపడివున్నదని అనుకోవడం కేవలం అవివేకము, అర్థరహితమైన విషయమని అన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు తెలుగు ప్రజల ఐక్యతకు సువిశాల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కొనసాగడంలోనే ఉన్నదని కాంగ్రెసు కార్యకర్తలు గుర్తించాలని ప్రజలకు తెలియ జెప్పాలని, అలా జరగనివాడు భవిష్యత్తు అంధకారమైపోగలదని శ్రీ పి. వి. హెచ్చరించారు.

క్షుద్రమైన సమస్య

ఇప్పుడు కొంతమంది ముర్కీ నియమాన్ని కల్పవృక్షంగా భావించి అలా ప్రవరం చేస్తుంటే దానినే కొందరు బ్రహ్మరాక్షసిగా చిత్రించి అలా ప్రవరం చేస్తున్నారని. ఈ నాడు జాతి ఎదుర్కొంటున్న సమస్యలతో పోల్చి చూస్తే ఇది క్షుద్రాతి క్షుద్రమైన సమస్య అని శ్రీ నరసింహారావు వక్కాణించారు.

ఈ సత్యసత్యాన్ని అందరూ గుర్తించిన నాడే ఈ రాష్ట్రానికి ప్రజలకు ముక్తి, భుక్తి వుంటుందని ఆయన అన్నారు.

సర్వశోభితము, సర్వాంగ సుందరము సకల జనప్రయోజనకారి అయిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు ముక్కలు చేయాలంటున్నారు అని ప్రశ్నిస్తూ, కొందరు స్వార్థపరులు చేసే ఈ ప్రయత్నాన్ని సాహసంతో, ధైర్యంతో విచ్ఛిన్నంచేయక పోతే తెలుగుజాతి తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చినది కాజాలదని శ్రీ నరసింహారావు హెచ్చరించారు.

"ముక్కను ఎక్కడ కొట్టినా, దానికి తలపై దెబ్బతగిలినా మూతిపై మొట్టకాయ తగిలినా, కాలుముడుతుంది. అలాగే కొందరు నాయకులు తమకు ఎప్పుడు ఈ రకమైన వ్యక్తిగత ఇబ్బంది ఏర్పడినా రాష్ట్రం విచ్ఛిన్నంచేయాలనే వివాదాన్ని లేవనెత్తుతున్నారు. అందువల్ల ఈ ప్రమాదకర వివాదంతో అంతర్లీనమైపోవు అసలు విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు.

లెజిస్లేటర్ల వైఫల్యం

శ్రీ తిమ్మారెడ్డి ఆరోపణ

కర్నూలు, మార్చి 1— పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు ప్రజల కోర్కెలు తెలుసుకొనలేక పోయారని, ప్రజల కోర్కెలు నెరవేరడానికి కృషిచేయక లేపోయారని మాజీ మంత్రి శ్రీ ఏ. తిమ్మారెడ్డి ఆరోపించారు.

నిన్న రాత్రి ఇక్కడ బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ సమస్యను ప్రధాని పరిష్కరించనందుకు విచారం ప్రకటించారు.

ప్రధాని లేదా కాంగ్రెసు అధ్యక్షుడు, లేదా కాంగ్రెసు కార్యదర్శి ఆంధ్రప్రజల అభిప్రాయాలు తెలుసుకొనడానికి ఆంధ్రలో పర్యటించకపోవడం పట్ల కూడా ఆయన విచారం వ్యక్తపరచారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ఆకివీడు ఒంటెద్దుబండ్ల సంఘంవారు నూరుబండ్లతో జరిపిన బ్రహ్మాండమైన ఊరేగింపు

వ్యవసాయ ఆదాయపు పన్ను రేట్లు

మొత్తం ఆదాయం — ఆదాయపు పన్ను చట్టంకింద పన్ను విధించే ఆదాయం	వ్యవసాయ ఆదాయం లేని వ్యక్తి చెల్లించవలసిన పన్ను	రు. 5 వేల నికర వ్యవసాయ ఆదాయంగల వ్యక్తి చెల్లించవలసినపన్ను	రు. 10 వేల నికర వ్యవసాయ ఆదాయంగల వ్యక్తి చెల్లించవలసిన పన్ను	రు. 20 వేల నికర వ్యవసాయ ఆదాయంగల వ్యక్తి చెల్లించవలసినపన్ను
రు.	రు.	రు.	రు.	రు.
5,000	లేదు	లేదు.	లేదు	లేదు
6.000	119	187	332	460
7,500	275	468.8	729	1 150
10.000	550	935	1.390	2 300
12 500	1 018	1.664	2 253	3 738
15.000	1,485	2.325	3 115	5.175
20.000	2.875	4.050	5 416	8 050
25.000	4.100	6 350	8 290	11.500
30 000	6.900	9 225	11.165	14.950
40 000	12.150	15.550	18 085	21 850
50 000	19.550	22 450	24 965	29 900
60.000	26 450	29.925	33 015	37 950
70.000	34 500	37.975	41 065	46 535
80 000	42,550	46 313	49 670	55 290
90.000	51.175	54.938	58 315	64 490
1.00 000	59.800	63 850	67.515	73 101
1.50 000	1 05 800	1.09.850	1 13 515	1,10 600
2 00 000	1 5 .800	1 56 138	1.60 070	1 61 754
2 50.000	2,00.175	2.05.013	2.08 965	2 15 625
3.00.000	2 49.550	2 53.888	2 57.840	2.64.500
5.00,000	4.45.050	4.49.387	4 53 340	4 60 000
10.00.000	9.33.800	9 38 .38	9.42 070	9.48 750

"పదిలోపుగా సమ్మె విరమిస్తే విద్యాసంవత్సరాన్ని కాపాడవచ్చు"

విద్యార్థులకు ఆంధ్ర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 1— విద్యార్థులు 10వ తేదీలోగా తరగతులకు హాజరైనపక్షంలో ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని కాపాడవచ్చునని ఆంధ్ర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య నిన్న ఇక్కడ చెప్పారు.

తరగతులకు తిరిగి హాజరుకావలసిందిగా ప్రొఫెసర్లతోసహా 45 మంది యూనివర్శిటీ అధ్యాపకులు ఇటీవల విద్యార్థులకు ఒక విజ్ఞప్తిచేశారు. అయితే, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేవరకు సమ్మె విరమించబోమని విద్యార్థులు ప్రకటించారు.

హైదరాబాద్‌లో గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. వి. కరీన్‌తోను, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎం. వి. రాజగోపాల్‌తోను చర్చలు జరిపి శ్రీ బుల్లయ్య నిన్ననే హైదరాబాద్‌నుంచి తిరిగి వచ్చారు.

విద్యార్థులు తిరిగి తరగతులకు హాజరుకావడానికి మార్గాన్ని సుగమంచేయడానికి విద్యార్థి నాయకులను విడుదలచేయవలసిందిగా శ్రీ కరీన్‌ను శ్రీ బుల్లయ్య సూచించినట్టు తెలుస్తున్నది.

అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశం

పరిస్థితి సమీక్షించడానికి అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశం త్వరలో జరుగుతుందని తెలుస్తున్నది.

శ్రీ శ్రీధరరావు విడుదల

ఇలావుండగా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల విద్యార్థుల కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ శ్రీధరరావును ఏలూరుపట్టణం జైలునుంచి నిన్న విడుదల చేశారు.

బ్రాహ్మణతరలో బ్రహ్మాండమైన ఊరేగింపు

బరంపురం, మార్చి 1— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ గత నెల 26 వ తేదీన బ్రాహ్మణతరలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. ప్రదర్శకులు "జై ఆంధ్ర" జండాలు చేబూని, ప్రత్యేకరాష్ట్రం కావాలంటూ నినాదాలు చేశారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు

లోకసభలో కార్మిక మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1— వ్యవసాయ కార్మికులకు ఇటీవల పెంచిన కనీస వేతనాల అమలులోని చిక్కులను గురించి రాష్ట్రాల ప్రతినిధులతో సంప్రతించడానికి త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి నేడు లోకసభలో వెల్లడించారు.

కనీస వేతనాల అమలుకు ఎదురవుతున్న యంత్రాంగం సరిపోతుందా లేదా అనే అంశాన్ని గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని ఆయన తెలిపారు.

హెచ్చించిన వేతనాలను అమలుజరపడంలో రాష్ట్రాలు విఫలమవడం గురించి పత్రికలు పెక్కు ప్రశ్నలు వేశారు.

వ్యవసాయ కూలీలకు ఇప్పటికి రోజుకు 50 పైసలు వేతనం చెల్లిస్తున్నట్టు కొందరు ఫిర్యాదు చేశారు.

వేతనాల అమలు విషయం కేంద్రం రాష్ట్రాలకు సలహా మాత్రమే యివ్వగలదని ఆయన అన్నారు.

మద్రాసు-బొంబాయి మెయిల్ పునరుద్ధరణ

మద్రాసు, మార్చి 1— మద్రాసు-రాయచూర్ మధ్య నడుస్తున్న 10, 9 మద్రాసు-బొంబాయి మెయిల్ రైళ్ళు నేటినుంచి పునరుద్ధరించినట్టు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

10వ నంబరు మద్రాసు-బొంబాయి మెయిల్ మద్రాస్ సెంట్రల్‌లో 8.50కి బయలుదేరుతుంది.

నేడు రాయచూర్‌వచ్చే తొమ్మిదవ నెంబరు బొంబాయి — మద్రాసు మెయిల్ అక్కడినుంచి మద్రాసుకూడా వెడుతుంది.

నేడు మద్రాసు సెంట్రల్‌కు ఉదయం 6.30 కు వచ్చిన 12వ నంబరు మద్రాసు-దాదర్ ఎక్స్‌ప్రెస్ రేపు అనగా మార్చి రెండవ తేదీన మద్రాసు సెంట్రల్‌నుంచి 8.35 కు బయలుదేరుతుంది.

కొచ్చిన్, బొంబాయి మధ్య 41, 42 మద్రాసు-కొచ్చిన్ శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లకు 12, 11 మద్రాసు-దాదర్ ఎక్స్‌ప్రెస్‌లకు రేపటినుంచి మూడవ తరగతి త్రీ టైర్ బోగీలు రెండు, ఒక సెకండ్ క్లాస్ బోగీ అమర్చుతారు.

అస్తమయం

శ్రీ విసపాముల సీతారామయ్య

మా తండ్రిగారైన శ్రీ విసపాముల సీతారామయ్యగారు తి. 25-2-1973 ఆదివారమునాడు స్వర్గస్థులైనారన్న, తంతి-తపాలా సౌకర్యములు సరిగా లేని కారణమున బంధు, మిత్రు లందరికి ఈ విధముగా తెలియజేయుటకు చింతిస్తున్నాము.

దశాహము తి 6-3-73 మంగళవారము అయినది.

గుంటూరు, 26.2.73. } ఇట్లు — కుటుంబము: లక్ష్మీనరసింహ శాస్త్రి, వీరరాఘవశర్మ, రాధాకృష్ణమూర్తి.



రిజిస్టర్డు ట్రేడ్ మార్కు నెం. 272558

అమ్మాళ్ చుట్టలు
TRY ONCE AMMAL BRAND CIGARS
AMMAL CIGARS
C.S.R. CIGAR CO ELURU
కష్టపడకు సువాసన మాటునున్న చుట్టలు
PROP:- CHALLAGOLLA SESHARAO

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు నెం, 272307

హెచ్చరిక

ఇక్కడ ప్రకటించబడిన ట్రేడ్ మార్కులు 1958 సంవత్సరపు ట్రేడ్ అండ్ మర్చెండైజ్ చట్టం క్రింద చుట్టలు కొరకు ఆలిండియా ప్రాతిపదికపై సక్రమంగా క్లాస్ 34 లో దినువ వివరించబడిన రిజిస్ట్రేషన్ నెంబర్ క్రింద దినువ పేర్కొనబడిన మా కర్మయింటు పేరున రిజిస్టర్ చెయ్యబడినవై వున్నవి.

సి. ఎస్. ఆర్. సిగర్ కంపెనీ పేరున వ్యాపారం చేస్తున్న

చల్లగుళ్ళ శేషారావు,

తూర్పువీధి, గోపాలస్వామి గుడివద్ద, ఏలూరు-1, ఆం. ప్ర.

పై ట్రేడ్ మార్కులను మరియు లేదా పై ట్రేడ్ మార్కులను పోలినవాటిని, లేదా అవే అని మోసగించడానికి వీలుగావున్న వాటిని ఏ వ్యక్తిగాని, పరింగాని, ఎంపెనీగాని వాడడం సదరు రిజిస్ట్రేషన్‌ల క్రింద సదరు ట్రేడ్ మార్కులపై మా కర్మయింటుకు చట్టరీత్యా గల సంపూర్ణమైన హక్కును భంగపరచడమే కాగలదనీ అటువంటి వ్యక్తి, పరం లేదా కంపెనీపై తగు సివిల్ లేదా క్రిమినల్ లేదా రెండూకూడా మా కర్మయింటు తీసుకొనడమేగాక, నష్టపరిహారాన్ని ఖర్చులతోకూడా రాబట్టుకోగలరనీ ఇందుమూలంగా దీనికి సంబంధించినవారికి అందరికీ నోటీసు ఇవ్వబడుతున్నది. మా కర్మయింటు తన వ్యాపారం పేరు "సి. ఎస్ ఆర్. సిగర్ కంపెనీ"ని 1971-వ సంవత్సరపు 1882 వ నెంబరు దాఖలాపత్రం ఎంగా యాజమాన్యంపై డిక్లరేషన్‌ను సబ్ రిజిస్ట్రార్ ఆఫ్ అస్యూరెన్సెస్, కలకత్తా వారి వద్దకూడా పైన పేర్కొనబడిన మా కర్మయింటు వుంచాడు.

ఎల్. ఆర్. స్వామి కో.,

ట్రేడ్ మార్క్ అండ్ పేటెంట్ అటార్నీస్,

తేనాంపేట, మద్రాసు-18; ఫోన్ : 443629.

బ్రాంచీలు : మదురై-1, ట్రిచి-2, బెంగుళూరు-53.

PARAMOUNT

'మార్చి 7వ తేదీలోగా ఆంధ్రలో పోటీ ప్రభుత్వం'

ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకులకు విశ్వవిద్యాలయ వైద్య విద్యార్థుల సభ తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 28— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ప్రకటించాలని కేంద్రాన్ని యాచించకుండా మార్చి ఏడవ తేదీలోగా పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకులను కోరుతూ ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల వైద్య విద్యార్థులు నేడు ఇక్కడ జరిగిన విద్యార్థుల సభలో ఒక తీర్మానం చేశారు.

ఉద్యమ నాయకులు ఆ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకపోతే ప్రజలే దానిని ఏర్పాటు చేస్తారని తీర్మానంలో హెచ్చరించారు. పార్లమెంటులో ప్రతిపక్ష స్థానాలలో కూర్చుంటామని, రాష్ట్రాన్ని సాధిస్తామన్న ఎం.పి.లు "శివరాత్రిలోపుగా రాజీనామాలు ఇవ్వాలని తీర్మానంలో హెచ్చరించారు.

ఆంధ్ర వెంకటేశ్వర యూనివర్సిటీల వైద్య విద్యార్థుల సభ ఇక్కడ కనకదుర్గ పరమేశ్వరి కల్యాణ మందిరంలో ఆంధ్ర మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగింది.

ఈ సభను స్థానిక వైద్య విద్యార్థి సంఘం నిర్వహించింది. సభకు 300 మంది హాజరయ్యారు.

సర్వశ్రీ వల్లభభోట్ల రాధాకృష్ణమూర్తి, ఎం. శేషగిరిరావు, తూమాటి ప్రభాకర్, వి. విజయసారథి, నల్లూరి రామారావు, జొన్నలగడ్డ రామకృష్ణమూర్తి, టి. హెచ్. బంబల్‌రావు, ఎ భావన్నారాయణ, వై. వి. బాబు, కుమారి డి. ఇందిర మాట్లాడారు.

తీర్మానాల సందర్భంగా శ్రీ జగదీశ్వరరావు రహస్యఓటింగు తీసుకోమని కోరగా సభలో ఉద్రిక్తత పెరిగినట్టు తెలుస్తున్నది. శ్రీ రావు తన ప్రతిపాదనను వుపసంహరించుకొన్న తర్వాత సభలో తీర్మానాలను ప్రతిపాదించారు. వామపక్షభావాలుగల శాసనసభ్యుల స్థానాలను ఖాళీ స్థానాలుగా ప్రకటించి ఎన్నికలు జరపాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరుతూ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

రాష్ట్రం వచ్చేవరకు సమ్మె కొనసాగించాలని విద్యార్థులను కోరారు. సమ్మె సాగించవలసిందని సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు విజ్ఞప్తి చేశారు.

లోగడ పెట్టిన షరతులు అంగీకరించే వరకు ఢిల్లీ చర్చలకు వెళ్ళవద్దని శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని కోరుతూ ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల వైద్య విద్యార్థులు తీర్మానం చేశారు.

కేంద్ర ప్రభుత్వం చర్యకు గుంటూరు విద్యార్థి నాయకుల హర్షం

గుంటూరు ఫిబ్రవరి 28— ఆంధ్ర ప్రాంతంలో వి జిల్లాల నుంచి సైన్యాన్ని ఉపసంహరించినందుకు విద్యార్థి నాయకులను ఇతర ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ నాయకులను విడుదల చేసి కేంద్రం చర్యపట్ల గుంటూరు విద్యార్థి నాయకులు హర్షం వెలిబుచ్చుతూ నేడొక సంయుక్త ప్రకటన చేశారు. ఈ ప్రకటనపై ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థుల సంయుక్త కార్యావరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. భీమేశ్వరరావు, గుంటూరు జిల్లా విద్యార్థి కార్యావరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ డి జె. ప్రకాష్, గుంటూరు కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ వి. విజయకుమార్, గుంటూరు కళాశాల విద్యార్థుల కార్యవర్గం కన్వీనర్ శ్రీ జి కృష్ణ సంతకాలు చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధీతో చర్చలకు శ్రీ సుబ్బారెడ్డి, ఇతరులు ఢిల్లీ వెళ్ళడానికి నిర్ణయం చేయడం పట్ల వారు హర్షం వెలిబుచ్చారు. అయితే, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు మినహా మరేదీ ఆంధ్ర ప్రజలను సంతృప్తిపరచజాలదని నాయకులు మరచిపోకూడదని, లేకపోయి నట్టయితే, వారు తిరిగి ఆంధ్ర భూమిలో అడుగుపెట్టడానికి అనుమతించడం జరగదని వారు ఆ ప్రకటనలో హెచ్చరించారు.

ఈ క్లిష్ట సమయంలో ఆంధ్ర ప్రజలను (శ్రీ సుబ్బారెడ్డి, ఆదార్య రంగా అన్యాయం చేయరన్న ఆశాభావాన్ని వారు ప్రకటనలో వ్యక్తం చేశారు.

తడలో 95 బస్తాల బియ్యం స్వాధీనం

అక్రమంగా మద్రాసు రవాణా చేస్తుండగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, మార్చి 1— అక్రమంగా మద్రాసు రైలులో రవాణాచేస్తున్న 95 బస్తాల మొలగొలకుల బియ్యాం పోలీసులు విన్న తడ రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. డి ఎస్ పి శ్రీ ఎ. వరదయ్య ఆర్.డి.ఓ శ్రీ ఎం.వి. కృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. ఎన్. జోసెఫ్ కేసు అచూకీ తీశారు.

స్వాధీనం చేసుకున్న బియ్యం వ్యాపారాదుడు ఎవరూ రాలేదు. అవసరమైన చర్య తీసుకునే విమిత్తం ఈబియ్యాన్ని సూళ్ళూరుపేట పంపారు.

విజయవాడలో నిషేధాజ్ఞల గడువు పొడిగింపు

విజయవాడ, మార్చి 1—పోలీసు చట్టంలోని 30వ సెక్షన్‌ను మార్చి ఏడవ తేదీ అర్ధరాత్రి వరకు పొడిగిస్తున్నట్టు విన్నరాత్రి వెల్లడైంది.

రైల్వేస్టేషన్‌నుంచి 300 గజాల చుట్టుపట వరకు అమలులోవున్న 144 వ సెక్షన్‌ను కూడా ఏడవతేదీ రాత్రివరకు పొడిగించారు.

గనుల చట్టం, 1952

ఓవర్‌మెన్స్ సర్టిఫికేటు ఆఫ్ కాంపిటెన్సీకు పరీక్ష

ఓవర్‌మెన్స్ సర్టిఫికేటు ఆఫ్ కాంపిటెన్సీకు తదుపరి పరీక్ష ఇండియన్ స్కూలు ఆఫ్ మైన్స్, ధన్‌బాద్ లేక కొందికాలంలో అర్హులుగల అభ్యర్థులకు ఇవ్వబడే అర్హత జేషన్స్‌లో తెలియపరచబడే ప్రదేశములోగాని 3-7-1973 న జరుపబడును. ఫీజు రు. 20/-లు. సిరిదార్ మరియు గాస్ టెస్టింగ్ సర్టిఫికేటు కలిగిన లిటరేట్ వ్యక్తి ఎవరైనా పరీక్షకు హాజరగుటకు అర్హులైవున్నారు. సిరిదార్ మరియు గాస్ టెస్టింగ్ మరియు ఫస్టు ఎయిడ్ సర్టిఫికేట్లు లేనివారు దరఖాస్తు చేసుకునవసరం లేదు. పను ఎయిడ్ సర్టిఫికేటు వాలిడిటీ పరీక్ష తేదీనాటికి పొడిగించబడాలి. ఓవర్‌మెన్స్ సర్టిఫికేటుకు జరిగిన పరీక్షలో తప్పిన అభ్యర్థి తను తప్పిన పరీక్ష తేదీనుంచి ఆరుమాసముల కాలంపాటు తిరిగి పరీక్షకు హాజరగుటకు అనర్హుడు.

పరీక్ష వివరములు మరియు నిర్ణీత దరఖాస్తు ఫారములు చైర్మన్, బోర్డు ఆఫ్ (కోల్) మైనింగ్ ఎగ్జామినేషన్స్ మరియు ది. డైరెక్టర్ — జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, ధన్‌బాద్. ఈస్టర్న్ రైల్వేవారి కార్యాలయమునుంచి పొందవచ్చును. అన్ని విధముల పూర్తి చేయబడిన నిర్ణీత ఫారములోని దరఖాస్తులు ఈ ఆఫీసుకు 4-5-1973 తేదీ నాటికి లేదా ఆలోపుగాని చేరునట్లు పంపాలి.

davp 591 (58 /72)

గాస్ వంట

భద్రతకు మరియు పొదుపుకు ముఖ్య సూచనలు

ఉపయోగించనపుడు సిలిండర్ వాల్వు మరియు బర్నర్ నాబ్‌లు ఆఫ్ (OFF) పొజిషన్‌లో వుంచాలి.

బర్నరును అంటించేపుడు నాబ్‌ను హై పొజిషన్‌కు త్రిప్పేముందుగానే వెలిగించిన అగ్గిపుల్ల పెట్టాలి.

గాస్ పైపు ఎప్పుడూ మంటకు దగ్గరగా పెట్టరాదు. పైపు మంచి కండిషన్‌లో వున్నదేమి, బర్నిరు యొక్క నాజిల్ భద్రముగా బిగించబడినదని నిర్ధారణ చేసుకోవాలి.

డబుల్ లాకింగ్ సిస్టంతో హాట్‌ప్లేట్ మరియు మిక్కిలి పొదుపైన వంట బర్నుకు పరిడైన బర్నరు డిజైను ఎన్నుకోవాలి.

నీరు లేదా పాలు మరుగుతున్నపుడు మిక్కిలి పొదుపు కోసం గాస్ కట్టివేయాలి. ఎక్కువగా ఉడకపెట్టటం అంటే గాస్ బర్ను అధికం. విటమినులు నశింపు అన్నమాట.

గరిష్ట పొదుపుకొరకు స్పెషల్ బర్నరు డిజైనతో సంపూర్ణంగా సెట్ చేయబడిన హాట్ ప్లేటు-అదనపు భద్రతకు డబుల్-లాకింగ్ సిస్టం-ప్లానెట్ అయి వున్నది. మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌చే అప్రూవ్ చేయబడినది.

అదనపు సౌకర్యములతో ఇటీవల తయారు చేయబడిన ప్లానెట్ హాట్‌ప్లేటు సమర్థవంతమైనది. గట్టిదైనదని విరూపింపబడినది.

సేల్సు సర్వీసు తర్వాత జీవితకాలం మన్నేదిగా ప్లానెటు అయివున్నది.



బందరు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ జరిపిన ఊరేగింపు

'ఢిల్లీ వెళ్ళే నాయకులు ప్రత్యేక రాష్ట్రం లక్ష్యాన్ని విడనాడరాదు'

ప్రధాని వైఖరి యాహ్యాఖాన్ ధోరణికి తీసిపోదని ఆచార్య రంగా విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, ఫిబ్రవరి 28— ఆచార్య రంగా నేడు ఇక్కడ ఆంధ్రజ్యోతి విలేకరితో మాట్లాడుతూ అవసరమైతే తాను ఢిల్లీ వెళ్ళి అక్కడ జరిగే చర్చలలో పాల్గొనడానికి సుముఖత తెలుపుతూ చర్చల కోసం ఢిల్లీ వెడుతున్న నాయకులు రాష్ట్ర విభజన వైఖరికి కట్టుబడివుంటారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రతిష్ఠ కోసం ప్రాకులాడక జాతీయ నాయకులవలె హుందాగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోర్కెను మన్నించగలరన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

రాజకీయ, అధికార పదవుల ప్రభావానికి లోనై అధికారంలో వుండే వారి కంటె అధికారంనుంచి వెడలగిన నాయకులు ముఖ్యంగా తనలాంటి వారు పరిస్థితులను అర్థం చేసుకొని వాటిని చక్కగా అంచనా వేయగలరని ఆచార్యరంగా అన్నారు. ప్రధాని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సమస్య విషయంలో అవలంబిస్తున్న వైఖరిని ఆయన విశదంగా విమర్శిస్తూ ఆమె ధోరణి యాహ్యాఖాన్ అవలంబించినధోరణికి ఎందులోను తీసిపోలేదని అన్నారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం జరుగుతున్న యత్నాలు ఒకవేళ విఫలమైతే రాష్ట్ర విభజన కోర్కె సాధ్యతకు వచ్చే జనరల్ ఎన్నికలను వినియోగించుకోవాలని ఆదార్య రంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు కృషిచేసినందుకు మనకు మనమే నిందించుకోవలసి వుంటుందని అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండు రాష్ట్రాలుగా విడిపోతే అవి రెండు ఇతోధికంగా అభివృద్ధి చెందడానికి వీలేర్పడగలదని ఆయన చెప్పారు.

ఒకప్పుడు విడిగా వున్న రెండు ప్రాంతాలు ఉమ్మడి రాష్ట్రంగా రూపొందాయని, అవి ఇప్పుడు తిరిగి విడిపోవడానికి అనుమతించక పోవడానికి గల కారణాలు తమకు బోధపడడం లేదని. ఒకప్పుడు మహారాష్ట్రకు అంతర్భాగాలుగా వున్న రాష్ట్రాలు విడిపోవడానికి కేంద్రం అంగీకరించి వాటిని విభజించి వేర్వేరు రాష్ట్రాలుగా రూపొందించిన విషయాన్ని ప్రస్తావించి ఆంధ్రప్రదేశ్ విభజనకు ఆ మాత్రాన్ని వర్తింపచేయకపోవడం అసూహ్యమని అన్నారు.

తాను ప్రధాని శ్రీమతి గాంధితో సంప్రతింపులు జరిపే సమయంలో గ్రామీణ ప్రాంతాలకు సి.ఆర్.పి దళాలు పంపవద్దని ఆమెకు సలహాయిస్తానని అన్నారు.

మన అభిప్రాయాలను ప్రస్ఫుటం చేయడానికి రిలే నిరాహారదీక్షం శిబిరాలు ఎంతగానో తోడ్పడుతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎన్. జి. ఓ. లకు ఆచార్యరంగా సలహా

ఎన్. జి. ఓ. లు సమ్మెచేసి ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యే బదులు వారు డ్యూటీకి హాజరై లాంఛనపుసమ్మెలు, బైఠాయింపు సమ్మెలు మొదలైన వాటిని ప్రారంభించాలని ఆచార్య రంగా సూచించారు. ఈ సూచనను పాటిస్తే వారు డబ్బుకు ఇబ్బంది పడవలసిన పనివుండదని అన్నారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తీర్చడం ఉద్యమ నాయకులకు ఒక జటిల సమస్యగా రూపొందిందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వైఖరిపట్ల ఆచార్యరంగా తీవ్ర నిరసన ప్రకటించారు.

శ్రీ ఎ. శ్రీరాములు ప్రకటన

గత రాత్రి ఇక్కడ జరిగిన నాగార్జున సాగర్ ఎన్. జి.ఓ.ల సమావేశంలో కానన సభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ ఆంధ్ర సమస్య గురించి 10 రోజులలో ఒక అనుకూలమైన నిర్ణయం కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఆ నిర్ణయం ఆంధ్ర సమస్యసానుకూలంగా పరిష్కారం కావడానికి ఉద్యోగుల సమ్మె విరమణకు తోడ్పడగలదన్నారు. సుమారు మూడు వందల మంది పేర్పాటు నాయకులు వున్నారని వారు ఎన్. జి. వో. లకు లక్ష రూపాయల వరకు ఋణ సహాయం చేసే స్థితిలో వున్నప్పటికి అందుకు వారు ముందుకు రావడంలేదని శ్రీ ఎ. శ్రీరాములు చెప్పారు.

వారు ఆ విధంగా ఋణ సహాయం చేసినే ఉద్యోగుల సమ్మె మరో రెండునెలలు కొనసాగడానికి వీలుంటుందని అన్నారు. రాజకీయ నాయకులు రాష్ట్ర విభజన కోర్కెను సాధించడంలో విఫలులైతే తాను ప్రధానితో ముఖాముఖిగా తన్ని విషయాలు మాట్లాడి 24 గంటలలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వచ్చేటట్టు చూస్తానని ఆయన చెప్పారు.

రెండు ప్రాంతాలవారు ఎవరికి వారు విడిపోవాలని గట్టిగా కోరుతున్నప్పుడు వారి కోర్కెను మన్నించడంలో ఇబ్బంది ఏమీ వుండదని ఆయన అన్నారు. డిటెన్యూలుగా వున్న ఎన్.జి.ఓలు అందరిని విడుదల చేసే వరకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఢిల్లీ వెళ్ళరాదన్నారు.

సమ్మె చేస్తున్న ఆంధ్ర ఎన్. జి. ఓ. లకు, ఉద్యోగులకు ఆర్థిక సహాయంగాని, ఋణసహాయంగాని అందడంలేదని శ్రీ ఎ. శ్రీరాములు తెలిపారు. సభకు స్థానిక ఎన్. జి. ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథరావు వందన సమర్పణ చేశారు.

స్థానిక కానసభ్యుడు, సమైక్యతావాది అయిన శ్రీ నిమ్మల రాములను తెలంగాణా విద్యార్థులు రిలే నిరాహార దీక్షల శిబిరం వద్దకు తీసుకొనివెళ్ళి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోర్కెను ఇలవర్చాలని కోరారు.

శ్రీ ఎన్. రాములు దానికి నిరాకరించి తాను మకాంచేసిన ప్రాజెక్టు హౌస్‌కు వెళ్ళారు. తర్వాత కొందరు విద్యార్థులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు హౌస్ వద్దకు వెళ్ళి వెలువలకు రావలసిందని ఆయనను కోరారు. శ్రీ ఎన్. రాములు ప్రాజెక్టుహౌస్ నుంచి వెలువలకు రాగా వారు ఆయనకు వనుపు, కుంకుమ, గాజులు ఇవ్వజూపారు.

ఇంతలో పోలీసులు అక్కడికి వచ్చినవారిని వెళ్ళిపొమ్మని కోరారు దానికి విద్యార్థులు నిరాకరించి నినాదాలు ఇరువైపులవారిని రెచ్చగొడుతూ కేంద్ర రిజర్వు పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు. లాఠీచార్జిలో ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. గాయపడినవారిని చికిత్స విమిత్తం అనువత్రిలో చేర్చినట్టు తెలుస్తున్నది.

విద్యార్థులు సమైక్యవాదులకు, శ్రీ నిమ్మల రాములకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిల్‌కాలనీ, పెలాన్‌కాలనీల వద్ద ఆంధ్ర, తెలంగాణా ప్రజల రిలేనిరాహారదీక్షల శిబిరాలు కొనసాగుతున్నాయి.

ఆంధ్ర సమస్యపట్ల ప్రధాని వైఖరిలో మార్పు

12 మంది ప్రత్యేకాంధ్ర, తెలంగాణా కాంగ్రెస్ ఎం. పి. ల హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— ఆంధ్ర సమస్యపట్ల ప్రధాని అవలంబించిన వైఖరిలో మార్పు వచ్చినందుకు పార్లమెంటులోని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన 12 మంది కాంగ్రెస్ సభ్యులు (పేర్పాటు వాదులు) హర్షం ప్రకటిస్తూ ఒక ప్రకటన చేశారు.

రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కేంద్ర నాయకులతో చర్చలకు ఢిల్లీ రావడానికి అంగీకరించినందుకు వారు అయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సమైక్యతావాదులుగా పేర్కొనబడుతున్నవారు ఆంధ్రప్రాంతంలో కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమం గురించి కేంద్ర నాయకులకు వున్నది వున్నట్టు చెప్పకుండా వారిని పెడత్రోవ పట్టించినందుకు విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్ర సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించగలమని ప్రధాని హామీ ఇచ్చిన దృష్ట్యా చర్చలకు మంచి వాతావరణం కల్పించాలన్న దృష్టితో లోకసభలో "ప్రత్యేక బ్లాక్"గా వ్యవహరించాలని లోగడ తీసుకొన్న నిర్ణయాన్ని వాయిదా వేసుకొన్నట్టు వారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ పత్రికలవారితో మాట్లాడుతూ, వరలో తమకు ప్రత్యేక స్థానాలు కేటాయించవలసిందిగా కోరుతూ లోగడ ప్రానిన లేఖపై ఎట్టి చర్య గైకొనవలదని లోకసభ సభ్యులు స్పీకర్‌కు ఈవరకే తెలియచేశామని, అయితే రాజ్యసభ సభ్యులుమాత్రం ఇంకా అట్టి అభ్యర్థన చేయలేదని చెప్పారు.

హైదరాబాద్, మార్చి 1— ప్రత్యేకాంధ్రోద్యమంలోని అహింసా ధోరణులకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం కారణమని, కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఆంధ్ర ప్రాంతం ఆర్. ఎస్. ఎస్. అధ్యక్షుడు జింగ్ కార్యదర్శి శ్రీ జి. కోదండరాం ఒక ప్రకటన చేశారు.

"దౌర్జన్య చర్యలకు పాల్పడకండి"

ఆంధ్ర ప్రజలకు ఎం. పి.ల విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమంలో పాల్గొంటున్న ప్రజలు దౌర్జన్య చర్యలకు స్వస్తి చెప్పాలని కూడా 12 మంది ఎం. పి.లు విజ్ఞప్తి చేశారు. సమైక్యతావాదులతో సహా ఎవరు కవ్వించినా ఆందోళనకారులు విజ్ఞతతో వ్యవహరించాలని వారు కోరారు.

ఎన్. జి. ఓ.ల పాత్ర

ఆంధ్రప్రదేశ్ విభజనకు జరుగుతున్న పోరాటంలో ఎన్ జి ఓ. లు వీరోచిత పాత్ర నిర్వహిస్తున్నారని వారు ప్రశంసించారు. ప్రత్యేకవాద నాయకులకు, ప్రధానికి మధ్య జరగనున్న చర్చలు ప్రయోజనకరం కాగలవన్న ఆశాభావాన్ని ఈ ఎం. పి. లు వ్యక్తపరిచారు.

సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన వారు: శ్రీయుతులు కె. సూర్యనారాయణ, పి. వెంకటరెడ్డి, బి. రాజగోపాలరావు, బి. బాపిరెడ్డి, ఎస్. బి. గిరి, ఎం. సంజీవరావు, ఎం. భీష్మదేవ్, జె. రామేశ్వరరావు, జి. ఎస్. మేల్కొటే కె. రామకృష్ణారెడ్డి, వి. తులసీరామ్.

నిడదవోలులో మెహర్‌బాబా 79వ జన్మదినోత్సవం

నిడదవోలు, ఫిబ్రవరి 28— అవతార్ మెహబాబా 79వ జన్మదినోత్సవాన్ని మొన్న ఇక్కడి వర్తకులు పనంగా నిర్వహించారు. శ్రీ ఎ. వెంకటస్వామి సభకు అధ్యక్షత వహించగా, శ్రీయుతులు వై. ఎస్. ప్రకాశరావు, జి. వెంకటానందం, పెంకన్న ప్రభృతులు ప్రసంగించారు.

మెహర్ కేంద్రంలో ప్రార్థనలు జరుగుతాయి.

"గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగల చర్య"

కేంద్రం బడ్జెట్‌లో వ్యవసాయ ఆదాయంపై పన్ను గురించి శ్రీ వెంకన్నచౌదరి హెచ్చరిక

మద్రాసు, ఫిబ్రవరి 28— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో, దిగుమతి చేసుకునే యంత్రాలపై పన్నులు అధికం చేయడంవల్ల పారిశ్రామికీకరణ ప్రగతి కుంటుపడగలదని, పెక్కు పరకులపై ఎక్సైజ్ సుంకం విధింపువల్ల, రైల్వే చార్జీలు, రవాణా చార్జీల పెంపుదలవల్ల ద్రవ్యోల్బణం తీవ్రతరం కాగలదని ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ వెంకన్నచౌదరి నేడు వ్యాఖ్యానించారు.

ఉక్కు, స్టెయిన్‌లెస్ స్టీల్, ప్రత్తిపై సుంకం పెంచడంవల్ల పారిశ్రామికోత్పత్తి ఖర్చులు పెరిగిపోగలవని, పెట్టుబడి మార్కెట్ దెబ్బతిని పోగలదని ఆయన అన్నారు.

వ్యవసాయాదాయంపై పన్ను విధింపు రైతులకు ప్రోత్సాహకరం కాకపోగలదని అన్నారు. విశాలమైన మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఇది ఆరోగ్యకరమైన చర్యకాదని ఆయన పేర్కొన్నారు.

యంత్రాలు మోటార్ ఆయిల్‌పై పన్నుల విధింపు పారిశ్రామిక ప్రగతిని కుంటుపరచగలదని మద్రాసులోని పారిశ్రామిక వర్గాలు విస్మయం వెల్లడించాయి.

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే యంత్రాలపై సుంకాలు పెంచడం వల్ల, కొత్త పరిశ్రమల నిర్మాణ వ్యయం పెరిగిపోగలదని భారత వాణిజ్యమండలుల సమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ కొరారి వ్యాఖ్యానించారు.

కడప జిల్లాలో కిరోసిన్, డీసెల్ ఆయిల్ కొరత

ఆహార ధాన్యాల ధరలు కూడా పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మార్చి 1— ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళన, వ్యాగన్ల కొరత, గూడ్స్ రైళ్ళు సరిగా నడవకపోవడం, విద్యుచ్ఛక్తి కొరత వలితంగా కడపజిల్లాలో కిరోసిన్, డీసెల్ ఆయిల్‌కు గిరాకి పెరిగింది.

కిరోసిన్, డీసెల్ఆయిల్ కొరత వలితంగా ఆయిల్ పంపు పెట్లు, మోటారు బస్సులు, లారీలు విరివుయోగంగా వుండిపోయాయి.

కడపలో బస్సు యజమాని ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ, అవసరమైన డీసెల్ ఆయిల్‌ను పంపడంలో ఆయిల్ కంపెనీ వివలమైనపక్షంలో రెండుమూడు రోజులలో పెక్కు బస్సులు, లారీలు నిలిచిపోవలసి వస్తుందని చెప్పారు.

ఆయిల్ కంపెనీ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ, మద్రాసు, ఇతర ప్రాంతాలలోని పెట్రోల్‌బంకుల కర్మాగారాలు ఆంధ్రకు అవసరమైనంత పెట్రోల్, డీసెల్ ఆయిల్ సరఫరా చేయడానికిసిద్ధంగా వున్నాయని. అయితే అవసరమైన వ్యాగన్ల కొరత ఎక్కువగా వున్నదని చెప్పారు. పీసా కిరోసిన్ కోసం పలువురు పెట్రోల్ బంకుల-ద్దకు వెళ్ళడం కానవచ్చింది.

కిరోసిన్‌ను పెద్దఎత్తున బ్లాక్ మార్కెట్‌లో విక్రయించారు. కిరోసిన్ కొరత లేకుండా, డీసెల్ ఆయిల్, వంటకు వినియోగించే నూనెల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి.

బహిరంగ మార్కెట్‌లో ఆహార ధాన్యాల ధరలు, ఇతర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. జిల్లాలో పేదవర్గాలవారు, మధ్యతరగతివారు ఆర్థికంగా పెక్కు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

డీసెల్ ఆయిల్, కిరోసిన్ విషయంలో అధికారులు సత్వరమే చర్యలు గైకొనని పక్షంలో బహిరంగ మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరిగే సూచనలు వున్నాయి.

జిల్లా కలెక్టర్‌కు వ్యాపారుల విజ్ఞప్తి

కడప, ప్రొద్దుటూరు ఆహారధాన్యాల వర్తక సంఘాల ప్రతినిధివర్గం మొన్న సాయంత్రం జిల్లా కలెక్టర్‌ను కలుసుకొని తమ సమస్యల గురించి ఒక మెమొరాండం సమర్పించారు.

అనుమతించిన కోటా ప్రాంతంలో ఒక ప్రదేశంనుంచి మరొక ప్రదేశానికి బియ్యం తీసుకొని వెడుతున్న లారీలను స్థానిక అధికారులు స్వాధీనం చేసుకొని, తమను అనవసరమైనచిక్కులకు గురిచేస్తున్నారని వ్యాపారులు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

దానిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గందరగోళ పరిస్థితివల్ల వర్తకులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినదని అన్నారు. క్రింద ఉద్యోగులను అనుమతించిన కోటాలో ఆహార ధాన్యాల రవాణా విషయాన్ని తగు ఉత్తర్వులు జారీచేయడానికి తాను సత్వరమే చర్యలు గైకొనగలనని కలెక్టర్ హామీనిచ్చారు.

దానికి ప్రతిగా తన చిక్కులను పూర్తిగా అర్థంచేసుకొని జిల్లా అధికారులు బియ్యం రవాణా విషయంలో వ్యాపారులు తనతో పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్ళిన వర్తకుల ప్రతినిధివర్గానికి కానసభ్యుడు శ్రీ జి. రంగారెడ్డి, కడప ఆహార ధాన్యాల వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బయ్య నాయకత్వం వహించారు.

రాష్ట్ర షికారి క్లబ్‌కు ప్రధాన పోషకుడుగా జనరల్ బెవూర్

హైదరాబాద్, మార్చి 1— ఆంధ్రప్రదేశ్ షికారి క్లబ్ ప్రధాన పోషకుడుగా వుండడానికి సైనిక దళం అధిపతి జనరల్ బెవూర్ అంగీకరించారు.

కడప జిల్లాలో విద్యాసంస్థలు

నేడే తిరిగి ప్రారంభం: కలెక్టర్ ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మార్చి 1— కడప జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను రేపు తిరిగి ప్రారంభించాలని జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

అయితే, జిల్లా విద్యార్థుల సంయుక్త కార్యావరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ జి. నాగేశ్వరరావు పేట చేసిన ఒక ప్రకటనలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయ్యేవరకు విద్యార్థుల విరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. జైళ్ళలో డిటెన్యూలుగావున్న విద్యార్థులు అందరిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా ఎన్. జి. ఓ. ల విజ్ఞప్తి

కడప జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యేవరకు విద్యాసంస్థలకు హాజరుకాకుండా సమ్మెలో పాల్గొనేటట్టు చూడాలని సమ్మెచేస్తున్న ఎన్.జి.ఓలకు విజ్ఞప్తి చేస్తూ జిల్లా ఎన్.జి.ఓల సంఘం గత రాత్రి ఇక్కడ జరిగిన సంఘ సమావేశంలో ఒక తీర్మానం చేసింది. రాష్ట్ర విభజనకు కేంద్రం అంగీకరించే వరకు సమ్మె కొనసాగించవలసిందని ఎన్. జి. ఓ. లకు, నాలుగవ తరగతి ఉద్యోగులకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

20 మంది గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె విరమణ

కృష్ణా జిల్లాలో

విజయవాడ, మార్చి 1— ఆంధ్ర ఎన్. జి. ఓ.లకు మద్దతుగా రెండు నెలల నుంచి సమ్మెచేస్తున్న కృష్ణాజిల్లాలోని రెవిన్యూ గెజిటెడ్ ఆఫీసర్లు విన్న పనులకు

"అజన్మ బ్రహ్మచారి"లో రాజసులోచన, నాగభూషణం, కె. వి. చలం, పద్మనాభం

అజన్మ బ్రహ్మచారి

బ్రహ్మచర్య దీక్షను విరమబద్ధంగా 52 ఏండ్లు సాగించిన మారుతీరావు మనస్సు సంపంగిప్రేమతో వ్రాసిన ప్రేమ లేఖలతో ఏనుగులు విహరించిన కలువల సరోవరం అయింది. విగ్రహం పడిలింది. మతెక్కించే పదజాలంతో మధురమైన ప్రేమ లేఖలు వ్రాసిన ఆ సంపంగి రూపం ఎలా వుంటుందో చూడాలన్న ఆకాంక్ష రేకెత్తగా, సెంటూ, గింటూ పూసుకుని సంపంగి యింటికి చేరాడు. అయితే స్వప్నసుందరి ఎంచరంగుల రామచిలుక కాదని ఒక్కసారి చూపుతో గ్రహించాడు మారుతీరావు.

"ఎట్టా సూస్తాడు. మీ రెప్పుడొస్తారని ఎదురు చూసి చూసి కన్నుకాడి, కాయలు కాసిపోనాయి. మనసంటాలా పొయేలే మందొద్దే సూసుండి. అట్లాగే మీకు అనిపించడం లేదా?" అంది ఆడపావురాయి తనకు గల భాషా ప్రావీణ్యం వెలగబెడుతూ.

జరిగిన మోసం గ్రహించడానికి తెలివైన మారుతీరావుకు అరక్షణం కూడా పట్టలేదు. మనను ప్రతీకార వాంఛతో కుతకుత ఉడికిపోతున్న మనుకూడా సంపంగి వ్రాసిన ప్రేమ లేఖలు దగ్గర ఉండిపోయాయని సందేహిస్తూ... నాకూ అనిపిస్తోంది....." అన్నాడు.

"అవేకాదే... అనిపిత్తాది... 52 ఏండ్ల ఎగ్గాలు లాగి పెట్టారాయె" అంది సంపంగి దగ్గరగా వస్తూ.

"కాబట్టి ఉండలేక విరహతాపాన్ని భరించలేక వచ్చాను" అన్నాడు. సంపంగి నాటకంలో తనూ ఓ పాత్ర ధరించాడు. "నా పోకు ఎంతయినయ్యారో" అంటూ కౌగలించుకుంది సంపంగి. ఆ కౌగిలి భరించలేక పిడిపించుకుంటూ "ఉండు చంద్రుడు చూస్తున్నాడు" అన్నాడు ఎబిందనాయకుడిలా మారుతీరావు.

'అది సంద్రుడేదే! ఎదురింటి రూమ్ లైట్..." అంది సంపంగి.

"అరిగో కోయిల కూసింది" అన్నాడు మారుతీరావు.

'దానిమొహం...కోడికూసినపుడు గాదా భయుఎదాల్సింది!" అంది సంపంగి.

ఇంతలో హార్మోనియం శబ్దంతో వాద్యసమ్మేళనం వచ్చింది బిలిబిల మంటూ.

"ఇదేమిటి" అన్నాడు మారుతీరావు.

'నా డాన్స్‌మాటా? ఓ ఎట్టుపడితా సూడు" అంటూ మారుతిరావుని తోలేసి డ్యాన్స్ ప్రారంభించింది సంపంగి. విధిలేక కూలబడ్డాడు ఆ కార్యసూరుడు.

ఈ హాస్య సన్నివేశం ప్రముఖ హాస్య నటులు శ్రీ పద్మనాభం దర్శకత్వంలో తయారయిన రేవా అండ్ ముటీ ఆర్టు ప్రొడక్షన్స్ వారి "అజన్మ బ్రహ్మచారి"లోనిది.

ఈ చిత్రంలో నాగభూషణం, పద్మనాభం, రామకృష్ణ, రాజబాబు, కె.వి. చలం గీతాంజలి, లీలారాణి మొదలైన ప్రముఖ నటీనటులు పాల్గొంటున్నారు.

మాటలు, పాటలగుమ్మి పద్మరాజు. అప్పలాచార్య, సంగీతం: కోదండపాణి, కెమెరా: జె. సత్యనారాయణ, దర్శకత్వం: బి. పద్మనాభం, నిర్మాత: బి. పురుషోత్తం, పిడుదల. ఆంధ్ర-సిడెడ్, లక్ష్మీఫిలింస్, నైజాం: శ్రీ పద్మా పిక్చర్స్.

"దేశోద్ధారకులు"

దీప్తి ఇంటర్ నేషనల్‌వారి "దేశోద్ధారకులు" మార్చి నెలలో విడుదల అవుతోంది. శ్రీ రామారావు కథానాయకుడుగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇంకా నాగభూషణం, ఎలికరెడ్డి, రాజనాల, పద్మనాభం, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, ముక్కామల, నారాయణరావు, వాణిశ్రీ, సావిత్రి, రాజమలోచన, శుభ, సంధ్యారాణి, పద్మజన్నా, చిన్నం మున్నగువారు నటిస్తున్నారు.

సంభాషణలు: మోదుకూరి జాన్సన్, మహాదేవన్ సంగీతం, నిర్మాత: యు.విశ్వేశ్వరరావు.

"బాలమిత్రుల కథ"

గౌరీకేసు కంబైన్స్ వారి "బాలమిత్రుల కథ" ఈనెల 1వ తేదీన విడుదల అయింది. ఈ చిత్ర నిర్మాత శ్రీ ఎస్. వి. నరసింహారావు. దర్శకుడు శ్రీ వరప్రసాదరావు రచయిత అడివిప్పు. దీనిలో జగ్గయ్య, కృష్ణంరాజు, నాగభూషణం, గుమ్మడి, రాజబాబు, సంధ్యారాణి, జ్యోతిలక్ష్మి, సూర్యకాంతం, దేవానంద్, సురేంద్ర మొదలైనవారు నటించారు. సంగీతం: సత్యం. విడుదల: నవయుగ.

బనారసీ బాబు

బాలకాలం తడువరి దేవానంద్ ద్విపాత్రాభినయంతో అలంకార్ చిత్ర బ్యానర్ పై దర్శక, నిర్మాత శంకర్ ముఖర్జీ నిర్మించిన కలర్ హిందీ చిత్రం త్వరలో ఆంధ్ర అంతటా విడుదలకు సిద్ధంగావుంది. కళ్యాణ్‌జీ ఆనంద్‌జీలు సంగీతం సమకూర్చిన ఈ చిత్రంలో రాఖీ యోగితాబాలి నాయికలుగా నటించారు. అత్యధిక ధనం వెచ్చించి నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీ వెంకటరమణవారు ఆంధ్ర అంతటా త్వరలో విడుదల చేస్తారు.

నేడే మొత్తం ఆంధ్రప్రాంతంలో నిరసన దినం

ప్రత్యేక రాష్ట్రోద్యమానికి పునరంకితం కావాలని కేంద్ర కార్యాచరణసమితి విజ్ఞప్తి

ప్రధాని వైఖరిలో ఈషణ్మాత్రమైనా మార్పు లేదని, నియంతృత్వధోరణిలో వున్నదని స్పష్టీకరణ

విజయవాడ, మార్చి 1—

రేపు నిరసన దినంగా పాటించి, ప్రత్యేక ఆంధ్రోద్యమానికి పునరంకితం కావాలని ఆంధ్ర ప్రజలను కోరుతూ కేంద్ర కార్యాచరణ సమితి తీర్మానించింది.

అసెంబ్లీ సభ్యులు రాజీనామా చేసి రాజ్యాంగ ప్రతిష్టంభన సృష్టించాలని సమితి కోరింది.

సమితి కార్యదర్శి శ్రీ ఎం. వి. రామమూర్తి ఇంకా ఇలా తెలియజేశారు:

"ఫిబ్రవరి 26, 27 తేదీలలో గుంటూరులో ఆంధ్రకార్యాచరణ సమితి కార్యనిర్వాహక వర్గ సమావేశం శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన జరిగింది.

27వ తేదీ సమావేశానికి సర్వశ్రీ తెన్నేటి విశ్వనాథం, గొట్టిపర్చున్న, ఎన్. శ్రీనివాసులనాయుడు, జూపూడి యజ్ఞనారాయణ, పసల సూర్యచంద్రరావు, ప్రగడ కోటయ్య, సుంకర సత్యనారాయణ, ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు, నిళ్ళంకర వెంకటరత్నం, సి. వి. కె. రావు, గుజ్జుల గంగాధరరెడ్డి, డాక్టరు ఎ.వి. నాగేశ్వరరావు, క్రొవ్విడి లింగరాజు, ఎం. వి. రామమూర్తి, డాక్టరు ప్రకాశచంద్ర శతపథి యార్లగడ్డ రాజగోపాలరావు, విద్యార్థి నాయకులు డి. జె. ప్రకాష్, ఎ. రామనారాయణ, పడింట్లి లక్ష్మీ నరసింహారావు, ఉప్పులపాటి వెంకటరత్నం, కొడాలి దామోదరయ్య, యలమంచిలి చంద్రశేఖర్, రావెల సోమయ్య, సి. వి. శివరామకృష్ణయ్య, ఎం. వి. ఆర్. అప్పారావుచౌదరి హాజరైనారు. శ్రీ సి. వి. కె. రావు సాయంత్రం 5.30 గంటలకు సమావేశంనుంచి వెళ్ళిపోయారు.

తీర్మానాల ననుసరించి శ్రీ జి. లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు అధ్యక్షులకి వ్రాసిన రాజీనామా లేఖ అధ్యక్షవర్గానికి అందజేశారు.

ఫిబ్రవరి 26వ తేదీన ఆమోదించిన తీర్మానమిది: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని సూత్రప్రాయంగా ఆమోదిస్తూ ప్రధాన మంత్రిగావి. అధ్యక్షులుగావి ప్రకటనచేసే వరకు ఉద్యమం కొనసాగించవలెనని ప్రజల వాంఛను తీర్చేవరకు కేంద్రంతో రాయబారాలు సంప్రతింపులు లేవని ఇంతకు క్రితం సారధ్యసంఘం చేసిన విధాన తీర్మానాన్ని కేంద్ర కార్యనిర్వాహకవర్గం ఆమోదిస్తున్నది. ఈ విధానాన్ని అంగీకరించే పార్టీతగాని, సంస్థకాగాని వ్యక్తులతగాని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సమష్టి కృషి సాగిస్తుంది.

వాయిదాపడిన సమావేశపు 28 వ తేదీ తీర్మానాలు ఇవి:

"ప్రత్యేక ఆంధ్రరాష్ట్రోద్యమసంయుక్త కమిటీ సమావేశకర్తగా ఈ పరిస్థితులలో తాను వ్యవహరించలేనని. ఇకనుంచి తాను ఆ పదవిలో లేనట్లుగా ఎంచుకొంటున్నానని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ బి.వి. సుబ్బారెడ్డికి, ఆంధ్ర కేంద్ర కార్యాచరణసమితి అధ్యక్షవర్గానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్రాసిన లేఖను చదవడం వారి దృష్టిని గమనించడమైనది.

సాయంత్రం 6.30 గంటలకు ఆమోదించిన తీర్మానమిది:

"ప్రధాన మంత్రి ఈరోజు (27వ తేదీ) లోకసభలో చేసిన ప్రకటనను దానికి తగిన శ్రద్ధతో పరిశీలించడమైనది. 1972 సంవత్సరం నవంబరు 27వ తేదీన ఆమె వైఖరి కన్నా ఆమె ఒక్క అంగుళం మేరకు కూడా ముందుకు అడుగు వేయలేదని అభిప్రాయపడుతూ విచారిస్తున్నారు. ప్రజాస్వామికవాది వాడే భాషలోకాక నియంతలు వాడే భాషలో ఆమె ప్రకటన వున్నది. ఆంధ్రులు ఆమె ప్రకటనను ప్రశాంత మనస్సుతో స్వీకరించలేరు. ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని ఏ మాత్రం తగ్గిపోని శక్తితో ఆంధ్రులు కొనసాగిస్తారు.

పార్లమెంటులో ఆంధ్ర ప్రాంతానికి చెంది శ్రీ కొమ్మారెడ్డి నాయకత్వాన పని చేసే 14 మంది లోకసభ సభ్యులు పార్లమెంటు సమావేశం ప్రారంభం అయ్యేనాటికి అక్కడ ఈ కార్యక్రమంలో పాల్గొనాలి.

రిలే నిరాహారదీక్ష శిబిరాలు ఉన్న కొనసాగించారి ఏలయిన చోట్ల గ్రామాలలో, పట్టణాలలో రిలే నిరాహారదీక్షల శిబిరాలు నెలకొల్పాలి.

ప్రజాభీష్టాన్ని ప్రతిబింబించకుండా ఇంకా సమైక్యవాదమని చెప్పుకొని ఆంధ్ర ప్రాంత శాసనసభ్యులు 53 గురు వున్నారు. వారి నియోజకవర్గాలలోని ప్రజాభిప్రాయాన్ని పార్లమెంటుకు, కేంద్ర ప్రభుత్వానికి, ప్రపంచానికి చాటే నిమిత్తం ఎన్నికల కమిషనరుని నియమించి, రిటైరయినవారితోసహా హైకోర్టు జడ్జీలు, ఇతర రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు నాయకుల పర్యవేక్షణంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయించాలని తీర్మానించడమైనది. ఎన్నికల కమిషనరును నియమించడానికి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి అధికారం ఇవ్వడమైనది.

ఎన్. జి. ఓలు, ఇతర ఉద్యోగులు, డాక్టర్లు, టీచర్లు ఉద్యమంలో నిర్వహించిన ఉజ్వలపాత్రకు వారిని అభినందిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలోనే తిరిగి పనిలోనికి వెళ్ళగలమని వారు పూర్వంచేసుకొన్న నిర్ణయం మేరకు పోరాటం సాగించగలరని విశ్వసించడమైనది.

బి. ప్రతి ఎకరానికి ఒక రూపాయి చొప్పున ఉద్యోగుల పన్ను నిధికి విరాళాలివ్వాలని రైతులకు కోరికకు విజ్ఞప్తిచేస్తున్నది. సమితి. ఈ నిధి ఉద్యోగులకు ఋణ వసతి కల్పించడానికి వినియోగపడుతుంది. ఈ నిధి వసూలు చేయడానికి ఎన్. జి. ఓ. ల సంఘాలు, తదితర సంఘాలు, టీచర్ల సంఘం అధ్యక్షులు తగు ఏర్పాట్లు చేయాలని గ్రామ మునసబులు, కరణాలు, గ్రామాధికారులు వారితో సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది.

సి. సర్వశ్రీ జి. లచ్చన్న, పసల సూర్యచంద్రరావు, జూపూడి యజ్ఞనారాయణ, జాగర్లమూడి చంద్రమౌళి, తెన్నేటి విశ్వనాథం ఎన్. జి. ఓ. లకు, తదితర ఉద్యోగులకు ముఖ్యంగా హైదరాబాద్‌లోని వారికి ఋణ వసతి కల్పించడానికి కృషి చేయడానికి నిధి సేకరణకు ప్రత్యేక కృషి చేయడానికి వారిని కోరడమైనది.

గ్రామాధికారులకు అభినందనలు

ఉద్యమాన్ని బలపరుస్తూ గ్రామ మునసబులు, గ్రామాధికార్లు చేసిన కృషిని అభినందిస్తున్నది సమితి. వారు ఎన్నులను వసూలు చేయకపోవడాన్ని హరిస్తున్నది.

సమైక్యతా శక్తులతో కలసి మిలిటరీ, సి ఆర్. పి. పోలీసు బలగాలు "అమాయక" ప్రజలపై అందులో స్త్రీలపై, బాలబాలికలపై జరిపే దమనకాండను ఆదుర్దాతో ఈ సమితి గమనిస్తున్నది. ఈ వివరాలను అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం ముందు వుంచడానికి నిశ్చయించడమైనది. రాబోయే ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఈ అక్రమ చర్యలకు బాధ్యులై నవారిని తగు వర్య తీసుకొనడానికి అనువుగా పైపిర్యాదు చేయడమైనది.

నూర్యాపేటలో కావుపాలా త్రాగి 78 మంది మరణానికి అలజడిచెందుతూ చనిపోయినవారి కుటుంబాలకు సానుభూతి ప్రకటిస్తున్నది.

మార్చి 6వ తేదీన తిరుపతిలో మధ్యాహ్నం రెండు గంటలకు సమితి సారధ్య సంస్థ సమావేశం జరుగుతుంది.

31 మంది డిటెన్యూల విడుదల

ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, మార్చి 1— ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధించబడిన డిటెన్యూలలో 31 మందిని ఎన్ని విడుదల చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడిన దృష్ట్యా వీరు విడుదల చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి నిన్న ఇక్కడ ప్రకటించారు.

కడచిన వారం సుమారు 50 మందిని విడుదలచేశారు. దీనితో విడుదల అయిన వారి సంఖ్య రెండు వందలైంది. సుమారు 50 మందిని కోరు విడిచిపుచ్చింది.

రాష్ట్రంలో వివిధ జైళ్ళలో ఇంకా 80 మంది వుండవచ్చునని ఆ ప్రతినిధి తెలియజేశారు.

"ఆంధ్ర లెజిస్లేటర్లు, ఎం. పి.లు రాజీనామా చేయాలి"

న్యాయవాదుల సంఘం సూచన

కాకినాడ, మార్చి 1— పరిపాలనా యంత్రాంగాన్ని మరింతగా స్తంభింపచేసి రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టించాలని ఆంధ్ర న్యాయవాదుల కార్యాచరణ సంఘం సెక్రటేరియట్ సూచించింది.

ఇటీవల ఇక్కడ సమావేశమైన సెక్రటేరియట్ పుస్తకంగా కార్యక్రమం నిర్వహించడానికి తద్వారా కాంగ్రెస్ నాయకులపై ఒత్తిడి తీసుకురావడం.

శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్నవారిపై ముఖ్యంగా మహిళలపై లాఠీఛార్జీలు చేయటం ప్రభుత్వం దమనవిధిని ఖండిస్తూ తీర్మానం చేశారు. అరెస్టులవల్ల నిరసన తెలియచేశారు.

సమ్మెను కొనసాగించాలని ఎన్.జి.ఓలు చేసిన నిర్ణయంపట్ల న్యాయవాదుల కార్యాచరణ సంఘం హర్షం ప్రకటించింది.

రాష్ట్రపతి ప్రధాని ప్రకటనలవల్ల మోసపోవలదని ఆంధ్ర ప్రజలను, నాయకులను హెచ్చరించారు.

రక్షణ పెడుగుదలవల్ల ఆందోళన పెరిగుతున్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రజాసంఘాలను ఏర్పాటుచేయాలని న్యాయవాదులకు ఇంకరులకు విజ్ఞప్తి చేశారు.

సంఘాన్నులైన న్యాయవాదుల సహాయంతో అనర్హరంవున్న న్యాయవాదులకు, వారి క్లాయంట్లకు ఋణ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

వసూలుచేసిన పిడుం వివరాలను ప్రజలకు తెలియచెప్పాలని వివిధ సంఘాల వారికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర విభజనోద్యమానికి వెనుకబడిన వర్గాల మద్దతు

—భీమవరం సమావేశం తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

భీమవరం, మార్చి 1— రాష్ట్రాన్ని తక్షణం విభజించాలని పశ్చిమ గోదావరి జిల్లా వెనుకబడినకులాల సంఘం కోరింది. మొన్న ఇక్కడి జరిగిన జిల్లా వెనుకబడిన తరగతులు, ఇతరుల సభలో శాసనసభ్యులు శ్రీ కరారి సత్యనారాయణ మాట్లాడుతూ, సమైక్య రాష్ట్రంలో కన్నా ప్రత్యేక రాష్ట్రంలోనే తమకు అధిక ప్రయోజనం లున్నాయి గనుక మొత్తం వెనుకబడిన కులాలవారందరు రాష్ట్ర విభజన కోరుతున్నారన్నారు.

వారికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పట్ల వ్యతిరేకత లేదని. అయితే, ఆంధ్ర సమస్యపై ఆమె వైఖరిని వారు వ్యతిరేకిస్తున్నారని శ్రీ సత్యనారాయణ అన్నారు.

శ్రీ భోగేశ్వరరావు సభికులకు స్వాగతం చెప్పారు. సభకు శ్రీ జి. రంగారావు అధ్యక్షత వహించారు.

తక్షణం రాష్ట్ర విభజనకు అంగీకరించని పక్షంలో, రాష్ట్రంలో కాంగ్రెసు తుడిచిపెట్టుకుపోయే అవకాశం వుందని అతిథి శాసనసభ్యులు శ్రీ విజయనరసింహరాజు కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని, కేంద్ర నాయకత్వాన్ని హెచ్చరించారు.

శ్రీయుతులు వై. నారాయణస్వామి, బెల్లిపాలి, తిమ్మరాజు, జి. శ్రీరామరాజు వక్తృతులుకూడ ప్రసంగించారు.

ప్రస్తుత ఉద్యమం పతక స్థాయి నిచేరుకున్నదని, తక్షణం రాష్ట్ర విభజన చేయాలని వారు తమప్రసంగంలో కోరారు.

హైదరాబాద్‌కు పగటి బస్ సర్వీసుల పునరుద్ధరణ

ప్రజల విజ్ఞప్తిపై స్థానిక ఆర్. టి. సి డిపో మేనేజరు శ్రీ షేక్ జహిరుద్దీన్ రెండు రోజులక్రితం హైదరాబాద్‌కు పగటి పూట బస్ సర్వీసులను పునరుద్ధరిస్తూ ఉత్తర్వు చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో డాక్టర్ల సమ్మె కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మార్చి 1— ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేవరకు సమ్మెను కొనసాగించడానికి తూర్పుగోదావరి జిల్లా మెడికల్ అసోసియేషన్ మొన్న ఇక్కడి సమావేశపై తీర్మానించింది.

ఈ సమావేశానికి డాక్టర్ బి. వీరాస్వామి అధ్యక్షతవహించారు.

మరొక తీర్మానంచేస్తూ, ఆంధ్రుల గౌరవాన్ని కాపాడి, హక్కులను ఎరిపించవలసిందిగా ఆంధ్ర నాయకులకు విజ్ఞప్తిచేసింది.

సమ్మెను కొనసాగించవలసిన అవసరతపై డాక్టర్ ఎ. రాఘవరావు, ఎమ్. ఎమ్. రాజు, సి. ఆర్. కె శర్మ, శ్రీరామ్ ప్రసంగించారు.

కొరుకొండలో మైనారిటి వర్గాల పెద్ద ఊరేగింపు

కొరుకొండ, ఏడుపర గ్రామాలకు చెందిన మైనారిటి వెనుకబడిన తరగతులకు చెందిన గ్రామస్థులు ఇక్కడికు 15 మైళ్ళ దూరాన గల కొరుకొండలో పెద్ద ఊరేగింపు జరిపారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని వెంటనే ప్రకటించాలని, ధరలను అదుపులోకి తేవాలని వినాదాలు చేశారు.

శ్రీ పి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన పెద్ద బహిరంగ సభ జరిగింది సభలో శ్రీయుతులు ఎస్ జాన్, డాక్టర్ సీతారామాంజనేయ, కె. బత్తయ్య, బి. వీరాస్వామి, కె. సీతారామమ్మ ప్రసంగించారు

నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తేవాలని వక్తలు కోరారు.

పైవాటీలు సంఘానికి డాక్టర్ పి. సీతారామాంజనేయ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఆంధ్రసేన నాయకుని అరెస్టు

స్థానిక ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. చైసును అంతరంగికభద్రతా చట్టం క్రింద అరెస్టుచేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు.

అరెస్టు అయిన వెంటనే శ్రీ చైసు ఒక పత్రికా ప్రకటన చేస్తూ, పెక్కు అరోపణలపై ఆంధ్రసేన నాయకులను అరెస్టు చేస్తున్నా, ఉద్యమం ఆగిపోదని ప్రత్యేక రాష్ట్రం సాధన కృషి ఆగిపోదని స్పష్టం చేశారు.

శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం విజ్ఞప్తి చేయడం చూస్తూ వుంటే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసికుండా వుండడానికి విశ్వాసించుకొనినట్టు కనిపిస్తున్నదని విమర్శించారు.

బియ్యం రవాణా చేస్తున్న లారీ అటకాయింపు

ఎనిమిది వేల రూపాయలు విలువచేసే 15 బస్తాల బియ్యాన్ని సోమవారం రాత్రి పటిలెన్స్ ఇన్ స్పెక్టర్ శ్రీ కె. వామనమూర్తి అడిషనల్ ఎస్ ఇన్ స్పెక్టర్ శ్రీ జి సూర్యారావు అదున స్కింపి సహకారంతో ఎట్టుకొన్నారు.

ఈ బియ్యాన్ని సంతపేటకు చెందినట్టు చెప్పబడుతున్నది. బాలసుబ్రహ్మణ్యం అని చెప్పుకొనే చిల్లర వ్యాపారస్తుకి రవాణా చేయబడుతున్నదట.

లారీ సరకును రాజమండ్రి సూపర్‌బజారుకు పంపించివేశారు.

లారీ డ్రైవరును నిర్బంధించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రోద్యమ భావి కార్యక్రమం

విజయవాడలో నాల్గవ తేదీన ప్రజా ప్రతినిధుల సమావేశం

విజయవాడ, మార్చి 1— విజయవాడ న్యాయవాదిసంఘం విజయవాడ మెడికల్ అసోసియేషన్‌లు ఒక సంయుక్త ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నాయి:

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన ఉద్యమాన్ని సమీక్షించుకొనడానికి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకొనడానికి సమిష్టి అవగాహనను మరింత పెంపొందించుకొనడానికి ఆంధ్ర రాష్ట్ర స్థాయిలోని ఎన్.జి.ఓలు, జి.ఓ.లు విద్యార్థి కార్యాచరణ సంస్థలు, అధ్యాపక సంస్థలు, ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం అంకితమైన వివిధ సంఘాలు, సేనలు సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఇంజనీరింగ్, వైద్య న్యాయవాద తదితర వృత్తి సంఘాల ప్రతినిధుల సమావేశం విజయవాడ మాంటిస్సోరీ ఆడిటోరియంలో ఆదివారం మార్చి నాల్గవ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఏర్పాటు చేయబడినది.

ఈ సమావేశానికి అయా సంస్థలు తమ ప్రతినిధులను పంపగోరుతున్నారు.

ఆంధ్ర మహిళాసంఘం ఆధ్యాత్మిక ప్రత్యేకరాష్ట్ర సాధనోద్యమాన్ని సమీక్షించుకొని, దాని కార్యక్రమాన్ని రూపొందించుకొనుటకుగాను ఈ నెల నాల్గవతేదీ సాయంత్రం మూడు గంటలకు మాంటిస్సోరీ ఆడిటోరియంలో సమావేశం జరుగును. అన్ని మహిళా సంఘ ప్రతినిధులను ఆ సమావేశానికి హాజరుకావలసినదిగా కోరారు.

శ్రీశైలం ప్రాజెక్టు ఉద్యోగులకు అరువుగా బియ్యం సప్లయి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 1— కర్నూలు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ల బోర్డు విన్న ఇక్కడ జరిగిన సమావేశంలో శ్రీశైలం ప్రాజెక్టుకు చెందిన ఉద్యోగులకు 40 వేల రూపాయల విలువ చేసే బియ్యం కిల్వలను అదుపు పద్ధతిసరఫరా చేయడానికి నిశ్చయించింది. సమావేశానికి శ్రీ ఎస్. రామచంద్రయ్య అధ్యక్షత వహించారు.

శ్రీశైలం మహాసంది క్షేత్రాలకు స్పెషల్ బస్సులు

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీశైలం, మహానంది క్షేత్రాలను సందర్శించే యాత్రికుల కోసం ఆర్. టి. సి. సంస్థ రాయచూర్, కర్నూలు, హైదరాబాద్, మహబూబ్‌నగర్, సంధ్యాల ప్రాంతాల నుంచి ఈ రెండు పుణ్య క్షేత్రాలకు నేటినుండి స్పెషల్ బస్ సర్వీసులను నిర్వహిస్తున్నది ఇవి వచ్చే నెల అయిదవ తేదీవరకు కొనసాగుతాయి.

విద్యార్థులకు విజ్ఞప్తి

ఆంధ్ర ఐక్య విద్యార్థి నిరసన

విజయవాడ, మార్చి 1— "ఆంధ్ర ఐక్య విద్యార్థి" అధ్యక్షులు శ్రీ బాబూరి సత్యప్రసాద్, కన్వీనరు అజ్జల శివశంకర్ ఈ కింది విధంగా తెలియచేశారు

"ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణపక్షం, రీజ్లు ఆంధ్ర ఉద్యమంనుంచి విరమించి తరగతులకు హాజరుకావలెనని విద్యార్థులకు చేసిన ప్రకటన విచారాన్ని కలిగించినది

క్లిష్టపరిస్థితులలో విద్యార్థులు పవిత్రమైన ఉద్యమాన్ని వదలి తరగతులకు ఎలా హాజరుకావగలరు?

ఆంధ్ర కళాశాల అధ్యాపకులు ఇటువంటి చేసిన ప్రకటనను కూడా మేము తీవ్రంగా నిరసిస్తున్నాము. వారి అభిప్రాయాన్ని గర్హిస్తున్నాము.

"ఉద్యమం తగ్గలేదు"

వీర కాకాని సేవాసంఘ నాయకుల ప్రకటన

విజయవాడ, మార్చి 1— ప్రధాని సూచన ప్రకారమో, లేక ప్రజాభిమతం ప్రకారమో మొత్తంపై శాంతియుతంగా ఉద్యమం జరుగుతున్నదని. అయినా శాంతియుతంగా పికెటింగ్ జరుపుతున్నవారిపై లాఠీఛార్జీలు జరుగుతూనే వున్నాయని వీర కాకాని సేవాసంఘ కార్యదర్శి శ్రీ అక్కిశెట్టి నాగమల్లేశ్వరరావు, కన్వీనర్ శ్రీ అంబటి సుబ్బారావు ప్రకటించారు. శాంతియుతంగా జరుగుతున్నంత మాత్రాన ఉద్యమం తగ్గిపోయినట్లు భావించరాదని వారు రైల్వే, ఆర్. టి. సి. కార్మికులకు మనవిచేశారు

నెల్లూరులో 3వ తేదీన ఆంధ్రసేన మహాసభ

మద్రాసు, మార్చి 1— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించాలన్న లక్ష్యం కోసం కృషి చేయకుండానే ప్రధాని మంత్రిని వింధ్యపర్వతానికి విమిత్తం ఉద్యమంలోవున్న "రాజకీయ నాయకులు" ఆందోళనను అణచివేయడానికి నిర్బిష్టమైన ఎత్తుకం ప్రకారం ఏమి చేస్తున్నారని ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ ఎం. జానకిరామ్ విన్న ఇక్కడి ప్రకటించారు.

అయన ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ ఇలా పేర్కొన్నారు:

"ఆంధ్రసేన కార్యకర్తలు, విద్యార్థులు రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో ఎన్నిట్టి వాదిని విపలంచేయాలి"

ఆంధ్రసేన సభ్యులను, విద్యార్థులను ఏదో ఒక ఆరోపణపై అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ఆరోపించారు.

"ప్రత్యేక రాష్ట్రమైన మా లక్ష్యం సాధించే వరకు" ఆంధ్రసేన విశ్రమించబోదని శ్రీ జానకిరామ్ స్పష్టం చేశారు.

మార్చి మూడవ తేదీన నెల్లూరులో రాష్ట్ర స్థాయిలో ఆంధ్రసేన మహాసభ జరుగుతుందని ఆయన తెలియ జేశారు.

విద్యుత్ ఉద్యోగుల యూనియన్ జిల్లా కార్యదర్శుల సమావేశం

విజయవాడ, మార్చి 1— విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ పన్నెండు జిల్లాలలోని కార్యదర్శులతో కూడిన కార్యవర్గ సమావేశం మార్చి నాల్గవ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలో జరుగనున్నది. యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు తెలియచేస్తున్నారు.

విజయవాడలో నేటి సినిమాలు

విజయా	అజన్మ బ్రహ్మచారి
వినోదా	ఇల్లు—ఇల్లాలు
ఈశ్వరమహల్	శ్రీ గౌరీమహాత్మ్యం
లక్ష్మీ	బాలమిత్రుల కథ
దుర్గాకళామందిరం	శ్రీకృష్ణవిజయం
అలంకార్	కొడుకు కోడలు
జై హింద్	డబ్బుకులోకం దాసోహం
రామా	గోవుల గోవన్న
రాజకుమారి	విచిత్రబంధం
సరస్వతి	ఐదవతులు
మారుతి	ఊరికి ఉపకారి
మేనక	దర్శపత్నీ
దుర్గామహల్	కాలం మారింది
శ్రీనివాస	బాల భారతము
నవరంగ్	పేద బిడ్డ గీత
వెంకటేశ్వర	సమాధి
కనకదుర్గ	జరూరత్
కేపిమహల్	Commandos
అప్సర	దిల్ కా రాజా
ఊర్వశి	2001: a Space Odyssey
లీలామహల్	Gringo

"దేవుడమ్మ"లో చలం వాల్గొన్న ఒక సన్నివేశం

మీ చెల్లింపులకు గుర్తుగా
చెక్కులనే వాడండి.
మీ చెల్లింపులు చెక్కుల
ద్వారా చేయండి.

SAVINGS ACCOUNT No. 14250
State Bank of Hyderabad
Code No. 51
Rs. 65
Sixty five only
STATE BANK OF HYDERABAD

"ఆంధ్రోద్యమాన్ని బజారుపాలు చేసినది ఇందిరాగాంధియే"

ప్రదర్శనలు మానితే తప్ప సమస్య పరిష్కారం కాదనడం హాస్యాస్పదమని శ్రీ తెన్నేటి వ్యాఖ్య

పోరాటాన్ని ఉధృతం చేయడం తప్ప రాజీకి ప్రసక్తి ఏమాత్రం తావులేదని బందరు సభలో ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మార్చి 1— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని బజారుపాలు చేసినది, ఉద్రేకపరచి ఉద్యమాన్ని ఉధృతం చేసినది భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధియే నని, ఇప్పుడు ఆమె బజారులో సమస్యను పరిష్కారం కావని పార్లమెంటు సభలో ప్రకటించడం హాస్యాస్పదమని ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమనాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడ విన్న రాత్రి జరిగిన బహిరంగ సభలో తీవ్రంగా విమర్శించారు.

స్థానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో పట్టణ కేంద్ర కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ అర్డర్లను కలెక్టర్లు, ఆర్.డి.ఓలు, తహసిల్దారులు అమలు పరుస్తున్నారని. వారివికూడా ఉద్యమంలోకి విద్యార్థులు, మహిళలు తీసుకువస్తే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం మరుక్షణం వచ్చేస్తుందని శ్రీ తెన్నేటి విశ్వనాథం చెప్పారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అనే ఉచ్చారణ 1907లో బందరులో డాక్టర్ పట్టాభి, ముట్నూరి, కోవెల్ల హనుమంతరావు పంతులు ప్రారంభించారని. ఈనాటి ఉద్యమం కూడా ఇక్కడే ప్రారంభమైనదని. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వచ్చేవరకు ఎవరు విశ్రమించకూడదని శ్రీ తెన్నేటి విజ్ఞప్తిచేశారు.

అక్టోబరు మూడవ తేదీన మూల్కీ సమస్య మీద సుప్రీంకోర్టు తీర్పువెలువడగానే విద్యార్థులు, ఎన్. జి. ఓ. లు. రాజకీయ నాయకులు ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకొని ప్రత్యేక రాష్ట్రం కోరారని. అప్పుడు ఆమె ఏమీ మాట్లాడలేదని, ఆంధ్రుల కోర్కెను బజారుపాలుచేసి ఇప్పుడు బజారులో సమస్యలు పరిష్కారంకావని అంటున్నదని, ఈ ప్రకటన పార్లమెంటు సభ్యులను మభ్య పెట్టడమేనని. ఆమెకు పార్లమెంటులో మెజారిటీ అత్యధికంకావడంవల్ల ప్రజాస్వామ్యం అనే సూత్రాన్ని మరచిపోయిన దని శ్రీ తెన్నేటి అన్నారు.

ఉత్తర హిందూదేశంలోని పత్రికలు ఆంధ్ర ఉద్యమానికి ప్రాధాన్యం యిస్తే అందరికి మన అశయం తెలుస్తుందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలమీద కక్ష వహించి వారి అశయం తీర్చక భారతప్రజలనుకూడా రెచ్చగొడుతున్నదని. ఉద్యమం ఉధృతం చేయడంతప్ప రాజీ అనే పదానికి ఇప్పుడు మన నిఘంటువులో తావులేదని శ్రీ తెన్నేటి స్పష్టం చేశారు.

శ్రీయుతులు ప్రకాశకందర శతపతి, ఎం. వి. శాస్త్రి, ఎం. వి. రామమూర్తి, (కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శులు) శ్రీమతి ఎం. వి. సుబ్రహ్మణ్యగార్లు ఉద్యమ కర్తవ్యాలను వివరించారు.

శ్రీ పసల ప్రసంగం

కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు మాట్లాడుతూ, ఉద్యమానికి విద్యార్థులే నాయకులని. రాజకీయ నాయకులు వారి వెనుక పలహా సంప్రతింపులకై వున్నారని అన్నారు. నాటక రంగంలో పాత్రపరై రాజకీయ నాయకుల పాత్రలు కూడా విద్యార్థులు గమనించాలని కోరారు. ఉద్యమం వెనుక ఎవరున్నా లేక పోయినా అది ఆగదని ఆయన గట్టిగా చెప్పారు.

అంధ్ర ప్రజాపరిషత్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ పేర్ని కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఉద్యమకారులలో అపోహలు తొలగించడానికి ఉద్యమంకోరే ప్రతి ఒక్కరి అభిప్రాయాలకు అనుగుణంగా కొత్త పార్టీ స్థాపించాలని కోరారు. కార్మికులకోసం ప్రేక్షకులుగా కూర్చుండక ఉద్యమంలో పాల్గొని పునీతులుకావాలని కోరారు.

ఆంధ్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ ప్రసంగిస్తూ కృష్ణానదిని ఒడ్డున కాకాని చిత్రాభస్మం చేతిలో పట్టుకొని ప్రమాణంచేసి. ప్రతిజ్ఞలు చేసిన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ బృందం పార్లమెంటుకు వెళ్ళి చేసినదేమిటని ప్రశ్నించారు.

ఇంతకన్నా ఆంధ్రులకు ద్రోహం లేదన్నారు. ఉద్యమానికి వ్యతిరేకంగా అందరు అనేక రకాలుగా ద్రోహం చేస్తున్న ఈ తరుణంలో ఉద్యమకారులు అలాంటి వారిని గ్రహించి మెలకువతో ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభకు లక్షమందికిపైగా హాజరైనారు. శ్రీ తెన్నేటి కాంగ్రెసు మంత్రుల రాజీనామాలు పార్టీ అధ్యక్షునికి కాక, స్పీకర్‌కు ఇప్పించినట్లయితే బాగుండేదని. ఇప్పుడు వారు కాంగ్రెసులో వున్నారో లేదో ప్రజలకు తెలియదని. వారికే తెలియదని విమర్శించారు.

ఫిబ్రవరి 28 న స్థానిక కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పురమందిరంలో జరిగిన సభకు శ్రీ కోకా నారాయణస్వామి అధ్యక్షతవహించారు. శ్రీ లంక సుందర రామయ్య స్వాగతం చెప్పారు.

ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ పసల సూర్యచంద్రరావు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంపై ప్రసంగించారు. కళాకారుల కర్తవ్యాలను ప్రబోధించారు. శ్రీ దావరాజు నరసింహారావు, శ్రీ నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రిగార్లు ఉద్యమ నిర్వహణలో కళాకారుల పాత్రలను వివరించారు.

శ్రీ చిత్తజల్లు వేణుబాబు వందన సమర్పణంచేశారు.

దుర్భిక్షనివారణకు కాల్టెక్స్ కంపెనీచే 50 వేలు విరాళం

కొంచాయి, మార్చి 1— టాయిలెట్ సామానులు తయారుచేసే ప్రముఖ సంస్థ కాల్టెక్స్-పామాలివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దుర్భిక్ష నివారణ నిధి క్రింద కేంద్ర ఏటుత్వానికి 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చింది.

ఈ సంస్థ జాతీయ సమస్యపై పెక్కు సందర్భాలలో పెక్కుసార్లు విరాళాలు అందజేసింది.

ఈ సంస్థ క్యాన్సర్, టి. బి. అనుబంధాలను ఇస్తున్నది.

అప్సర థియేటరు లైసెన్సురద్దు

విజయవాడ మార్చి 1— స్థానిక 'అప్సర' థియేటర్‌కు మూడు నెలలపాటు లైసెన్సును రద్దుచేస్తూ విన్న జిల్లా అధికారులు ఉత్తర్వు పంపారు. ఎటువంటి సీళ్ళు లేని టిక్కెట్లు అమ్మారని 1955 ఆంధ్రప్రదేశ్ సినిమాటగ్రాఫ్ నియమాలనుసరించి వ్యవహరించడం లేదని ఆ ఉత్తరవులో పేర్కొన్నారు.

విజయబాకీస్, లక్ష్మీటాకీస్ వినోదపు పన్ను కట్టడంవల్ల వాటికి తిరిగి లైసెన్సులను జిల్లా అధికారులు మంజూరుచేశారు.

అజయ్ మూవీస్ సమర్పించు...
అనారోగ్య పెహబాన్
ఈస్ట్‌మన్ కలర్
రాధా-సంజయ్
జగదీప్-జయశ్రీ
నిర్మాత: సత్యేన్ బోస్
సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ
ఆంధ్ర: రమాధిపతి లిమిటెడ్ లిమిటెడ్
ప్రెజెంట్: శ్రీధరులు మూవీస్



అశేష ప్రజాదరణ పొందిన త్వరలో శతదినోత్సవమునకు ఉరకలు వేస్తున్న,
కె. సుబ్బిరెడ్డి సమర్పణ
నవనీత ఫిలిం
ఇల్లు-ఇల్లాలు
కృష్ణ-జ్యోతి పి. చంద్రశేఖరరెడ్డి

ఆంధ్ర: శ్రీమయూరి పిక్చర్స్, సీడెడ్: నవభారత్ ఫిలిం, వైజాం: అల్లైడ్ ఫిలిం



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao